TGTEL/25/A4111

# మంచితనం

జర్నలిస్ట్ దినపత్రిక

MANCHITANAM JOURNALIST DAILY

manchithanamjournalist.online

శుక్రవారం, ఆగస్టు 07 2026, సంపుటి : 03 సంచిక : 21 - పేజీలు - 8 వెల : 5 రూ/..







### జీసీసీలకు తెలంగాణే

## బెస్ట్ డెస్టినేషన్



హైదరాబాద్, ఆగస్టు 6 : తెలంగాణకు 150 కొత్త జీసీసీలు 20 నెలల్లో రానున్నాయని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు (వ్యాఖ్యానించారు. జీసీసీలతో 1.5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. (గురువారం) జేఎల్ఎల్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. హైదరాబాద్‌ను జీసీసీ హబ్‌గా జేఎల్ఎల్ ఎంచుకుందని వెల్లడించారు. జీసీసీలకు తెలంగాణే బెస్ట్ డెస్టినేషన్ అని వివరించారు. ఏఐ, డీప్‌టెక్ రంగాల్లో తెలంగాణ దూసుకుపోతోందని ఉద్ఘాటించారు. జాతీయ జీసీసీ లీజింగ్‌లో హైదరాబాద్ వాటా 16 శాతం ఉందని చెప్పుకొచ్చారు. జీసీసీల విస్తరణలో వేగం పెరిగింది.. హైదరాబాద్ కార్యాలయ లీజింగ్‌లో జీసీసీల వాటా 42శాతమని మంత్రి తెలిపారు. హెల్త్‌కేర్, బయోటెక్, సెమీకండక్టర్లకు హైదరాబాద్ తొలి ఎంపిక అని వివరించారు. జేఎల్ఎల్ జీసీసీతో రెండేళ్లలో 1,600 ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులకు తెలంగాణ ఆకర్షణ కేంద్రమని వెల్లడించారు. ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీతో పెట్టుబడులకు కొత్త ఊపు వస్తోందని తెలిపారు. నైపుణ్యా భివృద్ధితో యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో జీసీసీల విస్తరణలో వేగం పెరిగిందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

### ఆగస్టు 15 నుంచి తెలంగాణలో

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ

## - ఆగస్టు 15 నుంచి పంపిణీ చేస్తామన్న మంత్రి ఉత్తమ్

హైదరాబాద్ :రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. త్వరలో కొత్త తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ ?కుమార్ ?రెడ్డి కీలక ప్రకటన చేశారు.కార్డులు ఎప్పుడు ఇస్తారు? : ఆగస్టు 15 నుంచి కొత్త తెల్లరేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ ?రెడ్డి తెలిపారు. అర్హులైన పేదలకు 1.05 కోట్ల కొత్త రేషన్ కార్డులు అందిస్తామన్నారు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ అధికారిక కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి ఉత్తమ్ ?వివరించారు.1.05 కోట్ల కార్డుల పంపిణీ : రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో 1.05 కోట్ల కార్డులను పంపిణీ చేస్తామని మంత్రి చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని ఉత్తమ్ వెల్లడించారు. కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు





చేరేలా ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని చెప్పారు. సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయిలో పంపిణీ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ చేస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సమన్వయంతో జిల్లా యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. లబ్ధిదారుల జాబితాల ఖరారు నుంచి కార్డుల ముద్రణ, రవాణా, పంపిణీ కేంద్రాల్లో ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాలు, మీడియా ప్రచారం, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ వరకు అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చే తెలిపారు.మరో కీలక మైలురాయిగా నిలుస్తుంది : పేద కుటుంబాల ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తూ, ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రయోజనాలను అర్హత పొందిన ప్రతి కుటుంబానికి చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పాలనలో ఇది మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

### జొన్న రైతులకు

## రూ.994 కోట్ల జమ



హైదరాబాద్, ఆగస్టు 6 :
జొన్న రైతులకు రూ.994 కోట్లు జమ చేశామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. 1.01 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసినట్లు స్పష్టం చేశారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ జొన్న కొనుగోలు విధానాన్ని తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఎంఎస్పీతో రికార్డు స్థాయిలో జొన్నలు కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర అందజేస్తున్నామని తెలిపారు. ఆధార్‌తో ఎరువుల కొనుగోలు.అమలును మరో పది జిల్లాలకు విస్తరిస్తున్నామని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. ఎరువుల విక్రయాల్లో డిజిటల్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఆధార్‌తో ఎరువులను కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రియల్‌టైమ్ స్టాక్ సమాచారం తమకు ఉందని వెల్లడించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు ఖీఖీా వ్యవస్థ చెక్ పెడుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ విస్తరణపై అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. అన్నదాతలకు వెంటనే ఆయిల్ పామ్ మొక్కలు అందజేయాలని సూచించారు.యువ ఆవిష్కర్తలకు ప్రోత్సాహం..డ్రిప్‌ను ఏర్పాటు చేయడం ఆలస్యం కాకూడదని మంత్రి తుమ్మల ఆదేశించారు. దీనిపై గ్రామాల్లో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. యువ ఆవిష్కర్తలకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం అందజేస్తోందని పేర్కొన్నారు. హ్యాండ్లూమ్ హ్యాకథాన్-2026 విజేతను మంత్రి సన్మానించారు. జాతీయ ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి వగ్గ శ్రీరామ్‌కు అభినందనలు తెలిపారు. నేతన్నల కోసం వినూత్న 'ఎర్గోనామిక్ బ్యాక్ సపోర్ట్' ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

### అణగారిన వర్గాల కోసం చివరి

## వరకూ పోరాటం చేస్తా



హైదరాబాద్, ఆగస్టు 6: సామాజిక న్యాయ తెలంగాణను తీర్చాదిద్దాడానికి ముందున్నామని టీఆర్ఎస్(తెలంగాణ రక్షణ సేన) అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఈరోజు(గురువారం) సరూర్‌నగర్‌లో నిర్వహించిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభలో మాట్లాడుతూ.. ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి వరకు సామాజిక న్యాయం కోసం పాటుపడలేదని విమర్శించారు. ఈ సభ తెలంగాణలో కొత్త చరిత్రకు నాంది పలుకుతుందని, అనేక మంది జీవితాల్లో మార్పు తీసుకురానుందని వెల్లడించారు.సామాజిక న్యాయం అనగానే అందరూ భయపడుతున్నారని.. అయితే ఇది ధర్మపోరాటమని కవిత అన్నారు. రాష్ట్రంలో బీసీలు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంచిందని ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరస్పరం ప్రేమ లేఖలు రాసుకుంటారని.. బీసీ బిల్లుకు ఆమోదం తీసుకురావడంలో ఈ దోస్తీ ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. వచ్చే బడ్జెట్ సమావేశాలలోపు బీసీ బిల్లుకు ఆమోదం రాకపోతే సంక్రాంతి తర్వాత ఢిల్లీకి వెళ్లి ఉద్యమం చేపడతామని కవిత హెచ్చరించారు.తెలంగాణలో ఇప్పటికీ కుల వివక్ష కొనసాగుతోందని కవిత అన్నారు. తాను అగ్రవర్ణ కుటుంబంలో పుట్టినా, అణగారిన వర్గాల కోసం చివరి వరకూ పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. అగ్రవర్ణాలకు చెందిన వారంతా కూడా బుద్ధుడి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలో సామాజిక న్యాయం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని, అలాగే ఆయనకు పద్మభూషణ్ పురస్కారం ప్రకటించేలా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలని కవిత డిమాండ్ చేశారు.

### ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి

## తెలంగాణ సీఎంగా ఉన్నారు



సిద్దిపేట, ఆగస్టు 6: సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ఈరోజు తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. గోదావరిలో 380 ల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. చరిత్రలోనే అనుమతి ఇచ్చిన ప్రాజెక్టులను రద్దు చేయాలని, రివ్యూ చేయాలని మొదటిసారి వచ్చిందని అన్నారు. గతంలో 18 వరకు సమావేశాలు జరిగాయని.. అజెండాలో తెలంగాణ ప్రాజెక్టులను పునఃసమీక్షించాలని, ప్రాజెక్టులను రద్దు చేయాలని ఎప్పుడూ రాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి అజెండా మార్పించాలని డిమాండ్ చస్టేజ్ 2కు సమ్మక్క సారక్క నీళ్లు అవసరమన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మించే విషయంలో ఏపీ సర్కార్‌తో తెలంగాణ సర్కార్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని హరీశ్ రావు ఆరోపించారు.

### 'అసలు భారత చట్టాలు

## పాటిస్తున్నారా లేదా?'

న్యూ ఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫేస్‌బుక్ పోస్టును తాత్కాలికంగా తొలగించిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం మెటాపై విచారణను మరింత వేగవంతం చేసింది. భారత చట్టాల్ని అసలు కంపెనీ నిజంగా పాటిస్తుందా? అల్గారిథంలు ఎలా పనిచేస్తున్నాయి? భారత రాజ్యాంగం, చట్టాలకు అనుగుణంగా సరైన భద్రతా వ్యవస్థలు ఉన్నాయా? అనే అంశంపై మెటా గ్లోబల్ అధికారుల్ని కేంద్రం మరోసారి ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం రోజు మెటా గ్లోబల్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం మెటా సాంకేతిక బృందంతో కూడా చర్చలు కొనసాగనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మెటా అల్గారిథంలు, కంటెంట్ నియంత్రణ వ్యవస్థలో భద్రతా చర్యలపై అధికారులు వివరణ కోరారు. ఇదిలా ఉండగా మెటా క్షమాపణల్ని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే స్వాగతించారు. ఇది భారత చట్టాలు, రాజ్యాంగం, పార్లమెంట్ విజయం అని ఆయన అన్నారు.అంతకుముందు బుధవారం రోజు జరిగిన సమావేశంలో మోదీ ఫేస్‌బుక్ పోస్టును పొరపాటున తాత్కాలికంగా పరిమితం చేసినందుకు మెటా క్షమాపణలు తెలిపింది. అంతేకాకుండా చిన్నారులపై లైంగిక దాడులకు సంబంధించిన కంటెంట్, డీప్‌ఫేక్‌లు, డబ్బులు తీసుకొని కొన్ని కంటెంట్‌లకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాల్లో లోపాలపై కూడా విచారం వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ



వర్గాలు వెల్లడించాయి. అమెరికా నుంచి భారత్‌కు వచ్చిన మెటా గ్లోబల్ అఫైర్స్ హెడ్ జోయెల్ కాప్లాన్ లిఖితపూర్వక ప్రకటనలో మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మెటా తరఫున మోదీ పోస్ట్‌కు పరిమితులు విధించడంపై క్షమాపణలు తెలిపినట్లు పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం ఆ క్షమాపణ మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ తరఫున వచ్చిందని వెల్లడించారు. రోజుల్లోగా క్షమాపణ రాకపోతే సోషల్ మీడియా సంస్థలకు లభిస్తున్న చట్టపరమైన రక్షణ, మినహాయింపుల్ని ఉపసంహరించుకునే అంశాన్ని పరిశీలిస్తామని హెచ్చరించింది.

### అరుణాచల్ బార్డర్‌లో భారత్,


## చైనా ఆర్మీ మధ్య ఘర్షణ

**- మరోసారి వార్తల్లో నిలిచిన భారత్, చైనా మధ్య సంబంధాలు**

అరుణాచల్: భారత్- చైనా దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఇండో- చైనా సరిహద్దులో ఉన్న అప్పర్ సుబన్‌సిరి జిల్లాలోని టాక్సింగ్ సర్కిల్ వద్ద భారత సైన్యం, చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ) మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నట్లు తెలుస్తోంది. ఇండియన్ ఆర్మీ, డ్రాగన్ సైన్యం మధ్య ముఖాముఖి ఘర్షణ, ఉద్రిక్తతలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న ఈ దృశ్యాలు 2026 జులై 26 నాటివని సమాచారం.టాక్సింగ్, మాజా, గలేము, పోత్రాంగ్ సరస్సు, అసఫిలా సమీపంలోని ఇతర ప్రాంతాల్లో చైనా నిర్మాణ కార్యకలాపాలు చేపడుతోందని 'నాహ్ వెల్ఫేర్ సొసైటీ' ఈ ఏడాది జూన్‌లో చేసిన ఆరోపణల నేపథ్యంలో ఈ వైరల్ క్లిప్‌లు మళ్లీ తెరపైకి వచ్చాయి.

### వైఎస్సార్సీపీ హయాంలో

## నామమాత్రంగా 'దిశ'



అమరావతి, ఆగస్టు 6:ఈనెల చివర్లోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభి స్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత సహచర మంత్రులతో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై చర్చించారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటిని సమర్థంగా విని యోగించుకుంటూ తాగునీటి ఎద్దడిని అధిగ మించాలని, ఆ తర్వాత ప్రాధాన్యతగా పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈనెల 17, 18, 19, 20 తేదీల్లో 4 రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీఎం తెలిపారు. గత పాలకులు దిశ చట్టం పేరుతో ప్రజల్ని మోసగించి, కేవలం ఉత్తుత్తి పోలీస్ స్టేషన్లు, వాహనాలతో హంగామా చేశారని మహిళల భద్రతకు తీసుకున్న చర్యలు శూన్యమని మండి పడ్డారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళల భద్రత కోసం సమగ్రంగా చట్టసవరణ చేసి, మరింత పటిష్టంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.ఆస్తుల వేలంతో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం : అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారుల్ని చంద్రబాబు ఆదేశించారు.

మంచితనం దినపత్రిక
MANCHITANAM JOURNALIST DAILY

# బోనాల పండుగలో జాగ్రత్తలు తీసుకోవాలి : శామీర్ పేట్ సబ్ ఇన్ స్పెక్టర్ జి సోమిరెడ్డి

**మంచితనం జర్నలిస్ట్, శామీర్ పేట్ :**
బోనాల పండుగ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శామీర్ పేట్ సబ్ ఇన్ స్పెక్టర్ జి సోమిరెడ్డి కోరారు. బోనంతో పాటుగా ఆడపడుచులు ఒంటరిగా కాకుండా గ్రూపులుగా బయలుదేరలన్నారు. ఏలాంటి ఆకతాయిలను గురించిన, అలాంటి వ్యక్తులు కనబడినను వెంటనే 100/112 కు లేదా 8712663261 అనే నెంబర్కు సమాచారం అందించాలని ఈ మేరకు ఓ ప్రకటనలో కోరారు. పండుగ సందర్భంగా ఎలాంటి డీజీలకు, పాడ్ బ్యాండ్ లకు అనుమతులు లేదనే విషయం నిర్వాహకులు గమనించాలన్నారు. వాటితో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పండుగను మన తెలంగాణ సంస్కృతికి అనుకూలంగా జరుపుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించుకొని, ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలన్నారు.

# ముని్సపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం : చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి



**మంచితనం జర్నలిస్ట్, శామీర్ పేట్ :** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. అలియాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 5వ వార్డు లో మున్సిపల్ జనరల్ నిధులు రూ.6.00 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తామన్నారు. మునిసిపల్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మునిసిపల్ గా తీర్చి దిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కన్‌రెడ్డి మాలతి మాధవ రెడ్డి, కౌన్సిలర్లు తల్లా స్వప్న రాంప్రసాద్, తలారి మౌనిక బాబు, కైరా గణేష్, మున్సిపల్ ఏఈఈ శ్రీమతి సనా షాహీన్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం : చైర్‌పర్సన్ శ్రీమతి కంఠం శిరీష కృష్ణా రెడ్డి


**- అలియాబాద్ మున్సిపాలిటీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**



**మంచితనం జర్నలిస్ట్, శామీర్ పేట్ :**
ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని చైర్‌పర్సన్ శ్రీమతి కంఠం శిరీష కృష్ణా రెడ్డి అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా అలియాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన ఉద్యమం, ఆయన ఆలోచనలు, త్యాగం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి ఎ. వెంకటేశం, మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**మంచితనం జర్నలిస్ట్ కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (న్యూస్):**



కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గురువారం అపురూప కాలనీలోని శ్రీ సాయి బాబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా వారి దర్శనం చేసుకుని రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాయిబాబా ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.తదుపరి బొబ్బ ప్రసాద్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, స్థానిక ప్రజలు, నాయకులతో ఆత్మీయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుబ్బల వెంకటరమణ, బొబ్బ ప్రసాద్, నాగ శిరోమణి, గోపాల్ రెడ్డి, కుంచె కృష్ణమూర్తి, మల్లేష్ గౌడ్, కొండలరావు, అంజిరెడ్డి, వినయ్ రెడ్డి, పాటిల్, వాణి, నాగలక్ష్మి, వనిత, రంగనాథ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బీజేపీ, బీజేవైఎం నిరసన

**- విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోంది: రావు పద్మ రెడ్డి**



**హనుమకొండ, ఆగస్టు 6**
రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంటెస్టెడ్ అభ్యర్థి శ్రీమతి రావు పద్మ రెడ్డి ఆరోపించారు.భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" నిరసన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల్లో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు.రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉద్యోగ ఇంటర్వ్యూలకు హాజరుకాలేక అనేక మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందకపోవడం, డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో ఉన్నత విద్య ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు.నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాట తప్పిందని, తమ హక్కుల కోసం ప్రశ్నించిన విద్యార్థులు, నిరుద్యోగులను ప్రభుత్వం క్రిమినల్స్‌గా చిత్రీకరిస్తోందని ఆమె ఆరోపించారు. తెలంగాణ విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ, బీజేవైఎం ఎల్లప్పుడూ పోరాడుతాయని స్పష్టం చేశారు.ప్రతి అర్హ విద్యార్థికి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని, విద్యార్థుల భవిష్యత్తు కోసం రాజీలేని పోరాటం చేస్తామని రావు పద్మ రెడ్డి హెచ్చరించారు. ఈ ఉద్యమంలో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీరాం రెడ్డి, బండి భాస్కర్, రాము గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థి నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశంలో మార్పు కోసం సీపీఐ పోరాటం.. హనుమకొండ జిల్లాలో పాదయాత్ర ప్రారంభం

**కాజీపేట, ఆగస్టు 6** దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సీపీఐ దేశవ్యాప్తంగా పోరాటాన్ని ప్రారంభించిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు గురువారం హనుమకొండ జిల్లాలో నిర్వహించిన పాదయాత్రను ఆయన కాజీపేటలోని వాటర్ ట్యాంక్ వద్ద ప్రారంభించారు.ఈ పాదయాత్ర కాజీపేట మార్కెట్, మడికొండ, ధర్మసాగర్ మండలం రాంపూర్, పెద్ద పెండ్యాల, ధర్మసాగర్, సాయిపేట, ముప్పారం, పీచర, వేలేరు గ్రామాల మీదుగా కొనసాగింది.ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఆరోపించారు. రైతు ఉద్యమాలు, విద్యార్థి-యువజన ఆందోళనలు దేశ ప్రజలు మార్పు కోరుకు ంటున్నారనే విషయానికి నిదర్శనమని పేర్కొన్నారు.సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీయడం, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడం, రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పించడంలో విఫలమవడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. అలాగే తెలంగాణ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, బయ్యారం ఉక్కు కర్మాగారం, ములుగు గిరిజన విశ్వవిద్యాలయం వంటి ప్రాజెక్టులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని విమర్శించారు.సింగరేణి సహా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై వినియోగించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సీపీఐ చేపట్టిన దేశవ్యాప్త పోరు యాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు, ప్రజానాట్య మండలి ప్రతినిధులు, డీహెచ్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలి...!

**- ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలు...!!**
**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...!!!**





**జనగామ, ఆగస్టు 6**
ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలని... జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో... జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాలు, భావజాలం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.అదే విధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, జనగామ మున్సి పల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అధికారులు అందరూ హాజరై, జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహ రావు, వైటిడిఎ సభ్యులు లక్ష్మి నారయణ నాయక్, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామేశ్వర చారి, ఆరే కుల క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు లింగాజి, జిల్లా బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి హరీష్, బిసి సంక్షేమ సంఘం మహిళా అద్యక్షులు గంగ భవాని , ఇతర కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, ఐడిఓసి సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

మంచితనం దినపత్రిక
MANCHITANAM JOURNALIST DAILY
TGTEL/25/A4111
శుక్రవారం, ఆగస్టు 07 2026


## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ప్రకాష్ అంబేద్కర్ భేటీ



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో వంచిత్ బహుజన్ అగాడీ అధినేత ప్రకాష్ అంబేద్కర్ గురువారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ బంజారాహిల్స్ లోని నివాసంలో కేటీఆర్‌తో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, పార్టీ నాయకులను కేటీఆర్ పరిచయం చేశారు. భేటీ అనంతరం ప్రకాష్ అంబేద్కర్‌ను కేటీఆర్ శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

## జయశంకర్ సార్ కేసీఆర్‌కు మించి మొండితనం

### ఉన్న నాయకుడిని ఒక్కరిని చూపించండి అనేవారు కేటీఆర్



**హైదరాబాద్ :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులుఅర్పించారు.ఈ సందర్భం గా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎందుకు మీరు కేసీఆర్‌ను అంత నమ్ముతరని చాలా మంది జయశంకర్‌సార్‌ను అడిగేది. ఆయన ఎప్పు డూ అనేది ఒక మాట అనేవారు.. కేసీఆర్‌కు మించి దక్షత, కమిట్‌మెంట్, తెలంగాణ సాధించాలనే మొండితనం ఉన్న నాయకుడిని ఒక్కరిని చూపించండి.. నేను మీ వెంబడి నడుస్తా అని అనేవారు. ఆయన మొహమాట ం కూడా పడేది కాదన్నా రు.దేవేందర్ గౌడ్ పార్టీ పెడితే వెళ్లి మీరు పోవొద్దు సార్ కేసీఆ ర్‌తో అసోసియేట్ అయి ఉన్నరని అంటే జయ శంకర్ సార్ ఒక మాట చెప్పిండు.. ఎన్ని పార్టీలు వస్తే అంత మంచిది ఏం కాదు.. తెలంగాణ రాష్ట్రం రావాలే.. ఆ రాష్ట్రం వచ్చే క్రమంలో నేను వాళ్లకు తెలంగాణ కోసం స్పర్ధ లేకుండా, సమాంతరంగా పనిచే యండి.. ఒకరికి ఒకరు కలహించు కోకండి.. ఎవరు చేసిన అల్టిమేట్‌గా మీరందరూ కోరుతున్నది తెలంగాణే కదా..చెప్పి వస్తన న్నారు. తెలంగాణ ఉద్యమం సమయం లో ఎన్ని కొత్త పార్టీలు పుట్టినా, వారికి తాత్కాలిక భావసా రూప్యత లేకపోయినా, లక్ష్యసారూప్యత ఉండాలని బలంగా వాదించి న గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు.తెలంగాణలో మళ్లీ నీళ్లకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతు ందని హరీష్ రావు ప్రెస్‌మీట్ పెట్టారని కేటీ ఆర్ తెలిపారు. తెలంగాణకు సంబంధిం చిన 7 ప్రాజెక్టులను రద్దు చేయాలని కేంద్ర ప్రభు త్వాన్ని ఏపీ ప్రభుత్వం అడుగుతుంది. ఢిల్లీ పార్టీ చేతుల్లో జుట్టు ఉంటే వాళ్లు ఆడించినట్లే ఆడాలి. అదే తెలంగాణ కోసం పుట్టిన పార్టీ అధికారంలో ఉంటే ఆ పరిస్థితి ఉంటుం దా.. అని కేటీఆర్ అడిగారు. లోక్‌సభలో తెలం గాణ విభజనను పాకిస్తాన్‌తో పోలిస్తే ఒక్క బీజేపీ, కాంగ్రెస్ ఎంపీ అయినా మాట్లాడ ిండా. అదే మనవాడు ఉంటే గల్లా పట్టి అడిగే వాడని అన్నారు.

## ఆగస్టు 15 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల కొత్తగా మంజూరైన లామినేటెడ్ ప్రజాపంపిణీ వ్యవస్థ రేషన్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేయనున్నది. స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15 నుంచి పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారిక మెమో జారీ చేశారు.ఈ ప్రకటనలో పేర్కొన్న విషయాలు.. కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతి నియోజకవర్గంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సమన్వ యంతో జిల్లా యంత్రాంగం ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలి.

ఆగస్టు 15న మధ్యా హ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంట ల వరకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలి. లబ్ధిదారుల జాబితాల ఖరారు నుం చి కార్డుల ముద్రణ, రవాణా, పంపిణీ కేంద్రాల ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాలు, మీడియా ప్రచారం, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ వరకు అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలి.

## గొప్ప పరిపాలన దక్షుడు

## జయశంకర్ సార్ కేయూ రిజిస్ట్రార్



**హనుమకొండ చౌరస్తా :** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గొప్ప పరిపాలన దక్షుడు, తెలంగాణ సాధనకు జీవితాంతం అంకితభా వంతో కృషి చేసిన మహనీయుడని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ) అన్నారు.

తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ 92వ జయంతిని పురస్కరించుకుని గురువారం ఆడిటోరియం ప్రాంగణంలోని బీసీ సెల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంచంద్రం మాట్లాడుతూ జయశంకర్ ప్రతి ప్రసంగం వాస్తవాలు, గణాంకాలతో కూడినదని, నిబద్ధతకు ఆయన నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొఫెసర్ బి.వెంకట్రామిరెడ్డి, కంట్రోలర్ కట్ల రాజేందర్, పి.కరుణాకర్, ఎం.లింగయ్య, పుల్లా శ్రీనివాస్, సంగాల మల్లేశ్వర్, ఆర్.కృష్ణయ్య, తిరునహరి శేషు, ఈసం నారాయణ, పాలక మండలి సభ్యురాలు అనితారెడ్డి, రమ, చిర్రా రాజు, బి.సురేష్‌లాల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ విద్యార్థులకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి బీఆర్ఎస్వీ డిమాండ్




**సూర్యాపేట :** ఇంజినీరింగ్ విద్యార్థులను 'క్రిమినల్ వేస్ట్ ' అని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా సూర్యాపేట జిల్లాలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులతో కలిసి బీఆర్ఎస్వీ నిరసన వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా విద్యార్థి విభాగం నాయకులు బంటు సందీప్ మాట్లాడుతూముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. ఉన్నత విద్యను అభ్యసిస్తూ దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కృషి చేస్తున్న లక్షలాది మంది ఇంజినీరింగ్ విద్యార్థులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. విద్యార్థుల సమస్యలకు పరిష్కారాలు చూపాల్సిన ప్రభుత్వం, వారిని కించపరిచే విధంగా మాట్లాడడం సమంజసం కాదనీ అన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థుల ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు , ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై ప్రత్యేక కార్యాచరణ ప్రకటి ంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ ంలో బీఆర్ఎస్వీ నాయకులు చామకూరి మహేందర్, మీసాల వెంకట్, పల్లెటి సృజాన్, పడిదల క్యాండీ, పడిదల విన్ను, బంటి, శ్రీరా మ్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ సిద్ధాంతాలతో తెలంగాణ రాష్ట్రం సాధ్యం



**నల్లగొండ :** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త (ప్రొఫెసర్ జయశంకర్) సార్ చూపిన మార్గం, సిద్ధాంతాల వల్లనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని నల్లగొండ నాయకులు అన్నారు. సార్ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న జయశంకర్ విగ్రహానికి నల్లగొండ జడ్పీ మాజీ చైర్మన్, మాజీ జిల్లా అధ్యక్షులు బండా నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ కాలంలో కేసీఆర్ కు వెన్నుదన్నుగా ఉండి తెలంగాణ రాష్ట్ర సాధనకు తమ సంపూర్ణ సహకారాన్ని అందించారని కొనియాడారు.జయశంకర్ సార్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవమానకరంగా ప్రవర్తిస్తుందని ఆరోపించారు. నల్లగొండలోని సార్ విగ్రహానికి అలంకరణ చేసి దండలు వేసే పరిస్థితి కూడా లేకపోయిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు తూట్లు పొడుస్తూ పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ గుండె వెంకటేశ్వర్లు, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సింగం రామ్మోహన్, అభిమన్యు శ్రీనివాస్, కంచనపల్లి రవీందర్ రావు, లోడంగి గోవర్ధన్, కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి , సిరిగిరి వెంకట్ రెడ్డి, అయితగోని యాదయ్య,,మారగొని గణేష్, దొడ్డి రమేష్, బనావత్ దీప్లా, రత్నగిరి శ్రీని , రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు .

## గుడ్ న్యూస్ జొన్న రైతులకు రూ 994 కోట్లు జమ



**హైదరాబాద్:** జొన్న రైతులకు రూ.994 కోట్లు జమ చేశామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుప్రకటించారు. 1.01 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసినట్లు స్పష్టం చేశారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ జొన్న కొనుగోలు విధానాన్ని తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఎంఎస్పీతో రికార్డు స్థాయిలో జొన్నల కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర అందిస్తున్నామని తెలిపారు. అమలు మరో 10 జిల్లాలకు విస్తరిస్తున్నామనిమంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. ఎరువుల విక్రయాల్లో డిజిటల్ పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఆధార్‌తో ఎరువుల కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రియల్‌టైమ్ స్టాక్ సమాచారం తమకు ఉందని వెల్లడించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు ఖీఖీూ వ్యవస్థ చెక్ చెబుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ విస్తరణపై అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. అన్నదాతలకు వెంటనే ఆయిల్ పామ్ మొక్కలు అందించాలని సూచించారు. డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకూడదని చెప్పారు. గ్రామాల్లో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. యువ ఆవిష్కర్తలకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం అందజేస్తోందని పేర్కొన్నారు. హ్యాండ్లూమ్ హ్యాకథాన్-2026 విజేతకు మంత్రి సన్మానించారు. జాతీయ ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి వగ్గు శ్రీరామ్‌కు అభినందనలు తెలిపారు. నేతన్నల కోసం వినూత్న 'ఎర్గోనామిక్ బ్యాక్ సపోర్ట్' మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

### ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి తెలంగాణ సీఎంగా ఉన్నారు

## రేవంత్‌పై హరీశ్ ఫైర్



**సిద్దిపేట:** సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. గోదావరిలో 380 ఎవీజల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. చరిత్రలోనే అనుమతి ఇచ్చిన ప్రాజెక్టులను రద్దు చేయాలని, రివ్యూ చేయాలని మొదటిసారి వచ్చిందని అన్నారు. గతంలో 18 వరకు సమావేశాలు జరిగాయని.. అజెండాలో తెలంగాణ ప్రాజెక్టులను పునఃసమీక్షించాలని, ప్రాజెక్టులను రద్దు చేయాలని ఎప్పుడూ రాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి అజెండా మార్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మీటింగ్‌ను బహిష్కరించాలని మాజీ మంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోతోందని ప్రశ్నించారు. సమ్మక్క- సారక్క ప్రాజెక్ట్‌కు 47 ఎవీజల హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చాక ప్రభుత్వం ఎందుకు వదులుకుంటుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ా=ూ్రా స్టేజ్ 2కు సమ్మక్క సారక్క నీళ్లు అవసరమన్నారు. ఒప్పందం చేసుకుందని హరీశ్ రావు ఆరోపించారు.

శుక్రవారం,
ఆగస్టు 07 2026

మంచితనం
జర్నలిస్ట్
MANCHITANAM JOURNALIST DAILY
దినపత్రిక
TGTEL/25/A4111



# ఏపీ మోడల్ స్కూల్స్ ఉద్యోగులకు గుడ్ న్యూస్




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 సంవత్సరాల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక శాఖ జారీ చేసిన జీవోఎంఎస్ నం.45కు అనుగుణంగా పాఠశాల విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ జి.ఓ. ఎం.ఎస్. నం.18ను విడుదల చేసింది. మోడ‌ల్ స్కూల్స్‌లోని ప్రతి ఉద్యోగికి ఈ పెంపు వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వుల అమలుకు సంబం ధించి తక్షణమే తగిన చర్య లు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్ట ర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో మోడల్ స్కూల్స్ సిబ్బంది సంతో షం వ్యక్తం చేస్తున్నారు.

# కావలిలో వైసీపీకి మరో షాక్ మండల కన్వీనర్ రాజీనామా




**నెల్లూరు:** నెల్లూరు జిల్లా కావలి వైసీపీలో అసంతృప్తి మరింత పెరుగుతోంది. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. బోగోలు మండలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ ఫొటోను ఏర్పాటు చేసి మాట్లాడిన మద్దిబోయిన వీర రఘు.. మండల కన్వీనర్ పదవితో పాటు రాజకీయా లకు కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిం చారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగా నికి గురై బోరున విలపించారు. పార్టీ కోసం ఎంతో కష్టపడ్డప్పటికీ తగిన గుర్తింపు, గౌరవం దక్కలేదనే ఆవేదనను వ్యక్తం చేసిన ట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాల వల్లే పార్టీ నేతలు ఒక్కొక్కరుగా దూరమవుతు న్నారని స్థానికంగా చర్చ జరుగుతోంది. ఇట వల బోరుగడ్డ, దగదర్తి తాళ్లూరి వర్గానికి చెందిన నేతలు పార్టీకి దూరం కాగా, ఇప్పుడు బోగోలు మండలానికి చెందిన వీర రఘు కూడా రాజీనామా చేయడం కావలి వైసీపీలో అంతర్గత విభేదాలను మరోసారి బయ టపెట్టింది. ఇప్పటికే కావలి పట్టణంలోని పలువురు కీలక నేతలు కూడా పార్టీకి దూరంగా ఉండటం రాజకీయంగా ప్రాధాన్య ం సంతరించుకుంది.

# ఏపీ కేబినెట్ ముందుకు 30కి పైగా అజెండా అంశాలు



**అమరావతి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సచివాలయంలో జరగనుంది. ఈ సమావేశంలో 30కి పైగా కీలక అజెండా అం శాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకా శం ఉంది. 'అమరావతి ఐ' ప్రాజెక్టుకు రీ-టెండర్లు పిలవడంతో పాటు, ఈ ప్రాజెక్టు కోసం గరిష్ఠంగా 10 ఎకరాల అదనపు భూమిని లీజుకు ఇవ్వాలనే ప్రతిపాదనపై నిర్ణ యం తీసుకునే అవకాశం ఉంది. క్వాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్ నిర్మాణ పనులను ఎల్ అండ్ టీ కు అప్పగించడంపై చర్చిం చను న్నారు. రూ.1,002.49 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు రుణ సమీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశముంది. మ్యాచ్ జరుగుతుండగా పడిన పిడుగు.. ప్లేయర్ మృతిఅసెంబ్లీ, హైకోర్టు భవనాల డిజైన్ల కోసం అదనపు కన్సల్టెన్సీ వ్యయంపై కేబినెట్‌లో చర్చ జరగనుంది. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయాన్ని రూ.206.60 కోట్లకు పెంచే ప్రతిపాదనను మంత్రివర్గం పరిశీ లించనుంది. అమరావతిలో భూ కేటా యింపులపై జీఓఎమ్ చేసిన సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది. ల్యాండ్ పూలింగ్ రైతులకు చెల్లించాల్సిన యాన్యుటీ కోసం రూ.300 కోట్ల రుణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. వైకుంఠపురం ఇనాం భూముల వివాద పరిష్కారంపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. దేవాదా య శాఖకు రూ.122.20 కోట్ల చెల్లింపుపై మంత్రివర్గం చర్చించనుంది. విశాఖపట్నంలోని వెలంపేట స్లమ్ పునరాభివృద్ధికి ప్రత్యేక సడలి ంపులు కల్పించే ప్రతిపాదనను కేబినెట్ పరిశీలించనుంది. 177 పేద కుటుంబాలకు రూ.28.44 కోట్ల వ్యయంతో గృహ నిర్మాణ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. భీమవరం, మార్కాపురం, నంద్యాలలో కొత్త అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల ఏర్పాటుతో పాటు పలు యూడీఏల పరిధుల మార్పులు, విలీనాలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉం ది. 'పాదచారుల భద్రత విధానం--2026'కు కేబినెట్ ఆమోదం తెలపనుంది. రాష్ట్రవ్యా ప్తంగా ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, రోడ్ సేఫ్టీ ఆడిట్ల అమలుకు కొత్త విధానంపై చర్చించనున్నారు. విద్యా, వైద్య సంస్థలకు కేటాయించిన భూము ల లీజు గడువును పొడిగించేందుకు అవసం మైన చట్ట సవరణలపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. మున్సిపల్ భూముల లీజులను 25 ఏళ్లకు మించి పునరుద్ధరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ దిశా బిల్లు సవరణలపై కేబినెట్ చర్చిం చనుంది. చేపల, రొయ్యల సాగు ఫారాలకు యూనిట్‌కు రూ.1.50 రాయితీ విద్యుత్ టారిఫ్‌ను 2026 జూన్ 1 నుంచి కొనసా గించే ప్రతిపాదనపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది.

# రెయిన్ అలర్ట్ మూడు రోజుల పాటు వర్షాలు



**విశాఖ:** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని తుపాను హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ మూర్తి తెలిపారు. ఉపరితల ఆవర్తనం కారణంగా నుంచి వరుసగా మూడు రోజుల పాటు వానలు కురవనున్నట్లు ఆయన వెల్లడిం చారు. వాయువ్య బంగాళాఖాతం, ఉత్తర ఒడిశాపై ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, ఇది సముద్ర మట్టానికి 900 మీటర్ల ఎత్తులో కొనసాగుతోందని మూర్తి పేర్కొన్నారు.

ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో ఈరోజు, రేపు, ఎల్లుండి వర్షాలు పడే అవకాశం ఉందని మూర్తి వెల్లడించారు. ఉత్తర, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురవనున్నట్లు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఉరుములతో కూడిన జల్లులు పడే సమయంలో ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని హెచ్చరించారు. ముఖ్యం గా రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని తుపాను హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ మూర్తి సూచి ంచారు.

# గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైళ్లు



**గుంతకల్లు(అనంతపురం):** ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంతకల్లు డివిజన్ మీదుగా రెండు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికా రులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కోయంబత్తూరు-జైపూర్ ప్రత్యేక వీక్లీ (06181) రైలును ఈనెల 13వ తేదీ నుంచి సెప్టెంబరు 3వ తేదీ వరకూ బుధవారాలలో నడపనున్నట్లు తెలియజేశారు. ఈ రైలు పేర్కొన్న తేదీల మధ్య గురువారాలలో నాలు గు ట్రిప్పులు నడుస్తుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (06182)ను ఈ నెల 16 నుంచి సెప్టెంబరు 6వ తేదీ వరకూ ఆదివా రాలలో నాలుగు ట్రిప్పులు నడపనున్నట్లు తెలిపారు. ఈ రైలు తిరుప్పూర్, ఈరోడ్, సేలం, జోలార్‌పట్టై, కాట్పాడి, రేణిగుంట, కడప, యర్రగుంట్ల, గుత్తి, డోన్, కర్నూలు సిటీ, గద్వాల, మహబూబ్‌నగర్, కాచిగూడ, కామారెడ్డి, నిజామాబాద్, బాసర, ముద్‌ఖేడ్, హుజూర్ సాహెబ్ నాందేడ్, పూర్ణా, హింగోలి డెక్కన్, వాసిం, అకోలా, మల్కాపూర్, భూసా వల్, జల్గావ్, ధరన్‌గావ్, ఉడ్నా, భరుచ్, వడోదర, గోద్రా, రత్లం, జవోరా, మండ్‌సోర్, నిమచ్, ఛత్తీస్?ఘడ్, భిల్వారా, బిజయ్‌నగర్, నాసిరాబాద్, అజ్మీర్, కిషన్‌గర్ స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు. అలాగే బాంద్రా టెర్మినల్-వెలంకని ప్రత్యేక రైలు (09059)ను ఈ నెల 27వ తేదీ, సెప్టెంబరు 1వ తేదీలలో రెండు ట్రిప్పులు నడపనున్నామన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (09060) ఈ నెల 30, సెప్టెంబరు 4 తేదీలలో రెండు ట్రిప్పులు నడుస్తుందన్నారు. ఈ రైలు బోరివాలి, వసాయ్ రోడ్, పన్వేల్, కర్జత్, లోనావాలా, పూనా, దౌండ్, షోలాపూర్, వాడి, యాద్గిర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం రోడ్డు, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, యర్ర గుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, కాట్పాడి, వెల్లూరు కంటోన్మెంటు, తిరువన మలై, విల్లుపురం, మయిలదుతురై, నాగపట ్టణం స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు.

### గుంటూరులో వైసీపీ నేత
# అంబటి రాంబాబుపై కేసు నమోదు




**గుంటూరు:** వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసు నమోదు అయ్యింది. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌పై అంబ టి అసత్య ప్రచారం చేశారంటూ జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు ఫిర్యాదు చేశా రు. రాజకీయ విద్వేషాలు, ప్రజాశాంతికి భం గం కలిగించేలా వీడియో పోస్ట్ చేశారం టూ ఫిర్యాదులో పేర్కొన్నారు. టీడీపీ నేత ఫిర్యా దుతో అరండల్ పేట పోలీస్‌స్టేషన్‌లో అంబ టిపై కేసు నమోదు అయ్యింది. సెక్షన్ 356, 353, 352, 61(2), 3(5) దీచీూ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదే వ్యవ హారానికి సంబంధించి ఇప్పటికే ఫిక్షన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ రెండు కేసులకు సం బంధించి అంబటి రాంబాబును అరెస్ట్ చేస్తా రా లేదా అనే దానిపై ఉత్కంఠ కొనసా గుతోంది.

# ఉత్తేజాన్నిచ్చే యోగ నిద్ర

క్కోరోజు సరిపోయేంత నిద్ర పట్టదు. ఆ స్థితి లో రోజంతా తల భారంగా ఉంటుంది. చురు గ్గా ఉండలేరు. ఉత్సాహంగా పని చేయలేరు. కాసేపు నిద్రపోతే ఈ బాధలన్నీ పోతాయ నుకుంటే... ఇంట్లో ఉన్నా నిద్రపోయే అవ కాశం ఉండదు. పిల్లల్ని జాగ్రత్తగా చూసు కోవడం, స్కూల్ నుంచి తీసుకురావడం, పెద ్దవాళ్లను చూసుకోవడం ఇవన్నీ సమయంతో ముడిపడి ఉంటాయి. కాబట్టి నిద్రలేమి సమ స్యను మెలకువలోనే పోగొట్టుకోవాలంటే యోగా నిద్ర చేయాలి. యోగాలో శవాసనం, ప్రాణాయామం తెలిసిందే. ఈ రెండిటినీ కలిపి చేస్తూ నాడీ వ్యవస్థను ఉత్తేజపరచవచ్చు. దీని కోసం ఒక చాపపై పక్కకు తిరగకుండా, కాళ్లు వంచకుండా నిటారుగా పడుకోవాలి. తల పక్కకు తిప్పవద్దు. అర చేతులను పైకి ఉంచాలి. శరీరం పడుకుని ఉండి, మనసుని మెలకువలో ఉండచమే యోగా నిద్ర. మనసులో గుర్తు చేసుకుంటూ ఉండాలి.

# విశాఖపట్నం నుంచి కొత్త రైళ్ల కోసం ప్రతిపాదన జీఎం సందీప్ మాథుర్



**విశాఖపట్నం:** వచ్చే ఏడాది గోదావరి పుష్కరా లకు సిద్ధంగా ఉన్నామని దక్షిణ కోస్తా రైల్వే జోన్ జీఎం సందీప్ మాథుర్ స్పష్టం చేశారు. ఈ పుష్కరాలు నేపథ్యంలో మూడు రైల్వేస్టేషన్లు.. రాజమండ్రి, గోదావరి, కొవ్వూ రు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గురు వారం విశాఖపట్నంలో ఆయన మాట్లా డుతూ.. విశాఖ రైల్వేస్టేషన్ అభివృద్ధి చేస్తున్నా మని చెప్పారు. ఈ రైల్వేస్టేషన్‌లో అదనంగా 6 నూతన రైల్వే ప్లాట్ ఫారమ్‌లు, 6 కొత్త రైల్వే లైన్లు వేయనున్నట్లు వివరించారు. నూతన ఎలక్ట్రానిక్ సిగ్నల్ వ్యవస్థ కూడా వస్తుందని అన్నారు. మరిన్ని కొత్త రైళ్లు విశాఖ నుంచి ప్రారంభిస్తామని చెప్పారు. బళ్లారి వైపు రైళ్లు పెంచుతున్నామని చెప్పారు. తిరుపతికి ట్రాఫిక్ అధికంగా ఉందన్నారు. విజయ వాడలో ఆటో మేటిక్ సిగ్నల్ వ్యవస్థను అభి వృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. మరిన్ని రైళ్ల లో కవచ్ వ్యవ స్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. అయితే విశాఖపట్నం నుంచి ఇప్పటికే అనేక కొత్త రైలు ప్రతిపాదన చేశామని ఆయన గుర్తు చేశారు. రైల్వే బోర్డు అంగీ కరించిన తరవాత విశాఖ నుంచి పూర్తి షెడ్యూ ల్‌తో అవి నడు స్తాయని జీఎం సందీప్ మాథుర్ పేర్కొన్నారు. కోటి పల్లి - నరసాపురం రైల్వే లైన్ కోసం ప్రభుత్వం నుంచి కొంత భూమి అవసరం అవుతుం దని.. దీనిపై ప్రభుత్వంతో సంప్రది ంపులు జరుపుతున్నామన్నారు. పలు వందే భారత్ రైళ్లు విశాఖపట్నం వస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికే గోదావరి ఉప నదులపై వంతెనల నిర్మాణాన్ని కొంత పూర్తి చేశామని వివరించారు. నరసాపురం- బెంగళూరు, తిరుపతి-విశాఖపట్నం మధ్య నడిచే రైళ్లను రెగ్యులర్ చేస్తున్నట్లు వివరించారు. విజయ వాడ, గుంతకల్లు డివిజన్లతో చర్చలు జరిపా మన్నారు. కృష్ణపట్నం పోర్ట్ ఉత్పతి పెరుగు తోందని వివరించారు. ఈ ఏడాది 108 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో ముందు కు వెళ్తున్నామని వెల్లడించారు.

# సాలకట్ల బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి టీటీడీ అదనపు ఈవో



**తిరుమల :** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి (అధికా రులను ఆదేశించారు. తిరుమల పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మంది రంలో గురువారం నిర్వహించిన బ్రహ్మోత్స వాల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్స వాలను నిర్వహించనున్నామని వివరించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్సుల సంఖ్యను అవసరానికి అనుగుణంగా పెంచాలని సూచి ంచారు. చిన్నారులు తప్పిపోకుండా చైల్డ్ ట్యాగ్‌ల పంపిణీని విస్తృతంగా చేపట్టాలని కోరారు. విద్యుత్ కేబుళ్లు, తాత్కాలిక విద్యుత్ వ్యవస్థల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకు ండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశి ంచారు. ముఖ్యంగా గరుడ వాహనం, చక్రస్నానం రోజున అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని సూచించారు. తిరుపతి జేఈవో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో 25 రాష్ట్రాలకు చెందిన కళా బృందాల తో పాటు సింగపూర్, జర్మనీ నుంచి కూడా కళా బృందాలు వచ్చేలా చర్యలు చేప ట్టామని తెలియజేశారు. ఈ సమీక్షలో టీటీడీ జేఈవో డాక్టర్ ఏ.శరత్, సీవీఎస్వో మురళీ కృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# భారతీయ చేపల నౌకకు శ్రీలంక తీరంలో ప్రమాదం

## 11 మంది సిబ్బందిని రక్షించిన శ్రీలంక నేవీ

**శ్రీలంక:** చేపల వేట కోసం వెళ్లిన భారతీయ నౌక శ్రీలంక జలాల్లో ప్రమాదానికి గురైంది. దీంతో నౌకలోని సిబ్బందిని శ్రీలంక నేవీ రక్షించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్ని గురువారం శ్రీలంక నేవీ వెల్లడించింది. వారి వివరాల ప్రకారం.. 11 మంది జాలర్లు, సిబ్బందితో కూడిన భారత నౌక బుధవారం, సముద్రంలో వేటకు వెళ్లింది. ఈ క్రమంలో భారత ప్రాదేశిక జలాల్ని దాటేశారు. ఇంటర్నేషనల్ మారిటైమ్ సరిహద్దును దాటి, శ్రీలంక జలాల్లోకి ప్రవేశించారు. ఇలా వెళ్తుండగా ఈ నౌక శ్రీలంక ఉత్తర తీరంలో, నెడుంతీవు అని పిలిచే డెల్ట్ ఐలాండ్ వద్ద ప్రమాదానికి గురైంది. ఒక పగడపు దిబ్బకు నౌక గుద్దుకుని, ధ్వంసమైంది.ఇదే సమయంలో అక్రమంగా తమ జలాల్లోకి భారత నౌక రావడాన్ని గమనించిన శ్రీలంక నేవీ వారిని సమీపించింది. నౌకలోని వారితో ప్రమాదం లేదని గుర్తించింది. ఈ నౌక ప్రమాదానికి గురైందని



తెలుసుకుని, సహాయక బృందాలకు సమాచారం అందించారు. వారు వచ్చి, నౌకలోని 11 మంది భారతీయుల్ని రక్షించారు. ఈ ఘటనలో నౌక స్వల్పంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది.

11 మందిని అదుపులోకి తీసుకున్న శ్రీలంక నేవీ.. వారి విషయంలో చట్టపరంగా వ్యవహరిస్తామని తెలిపింది. ఈ ప్రమాదం జరిగిన ప్రదేశం పాల్క్ అనే జలసంధి వద్ద ఉంది. ఇది శ్రీలంక ఆధీనంలో ఉంటుంది. ఇక్కడికి భారతీయ నౌకలు కొన్నిసార్లు దారి తప్పి వెళ్తుంటాయి. దీంతో వారిని శ్రీలంక నేవీ అరెస్టు చేస్తుంది.అలాగే, అక్కడి నుంచి వచ్చే జాలర్లు కొన్నిసార్లు భారతీయ ప్రాదేశిక జలాల్లోకి ప్రవేశిస్తారు. దీంతో వీరిని ఇండియన్ నేవీ అరెస్టు చేస్తుంది. ఇలా నిత్యం రెండు దేశాల మధ్య జాలర్ల అరెస్టులు సాధారణమైపోయాయి. ఈ ప్రదేశంలో చేపలు ఎక్కువగా ఉండటం వల్ల రెండు దేశాలకు చెందిన జాలర్లు ఇక్కడ చేపల వేట కొనసాగిస్తారు. ఈ క్రమంలో కొన్నిసార్లు హద్దు దాటి ఒకరి జలాల్లోకి ఇంకొకరు ప్రవేశిస్తుంటారు. ఇలా అరెస్టు చేసిన వారిని నిబంధనలకు అనుగుణంగా విడుదల చేస్తుంటారు

# ఊడిపడిన ప్రభుత్వ ఆసుపత్రి స్లాబ్ పెచ్చులు

## మహిళ తలకు తీవ్ర గాయాలు



**జైపూర్:** ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద స్లాబ్ పెచ్చులు ఊడిపడ్డాయి. ఆ సమయంలో అక్కడ నడుస్తూ వెళ్తున్న ఒక మహిళ తలపై శిథిలాలు పడటంతో ఆమె తీవ్రంగా గాయపడింది. సీసీటీవీలో రికార్డైన ఈ షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రాజస్థాన్‌లోని చురు జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సుజన్‌గఢ్‌లోని ప్రభుత్వ ఫతేపురియా మాతా శిశు ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద సీలింగ్‌లోని ఒక భాగం అకస్మాత్తుగా కూలిపోయింది. అక్కడ నడుస్తూ వెళుతున్న మహిళపై శిథిలాలు పడ్డాయి. తలకు తీవ్ర గాయమైన ఆమెను ప్రభుత్వ బగాడియా సబ్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.కాగా, ప్రభుత్వ ఆసుపత్రి సీలింగ్ పెచ్చులు ఊడిపడటం చూసి అక్కడున్న వారు షాక్ అయ్యారు. ఆ ఆసుపత్రి పాత భవనం శిథిలావస్థకు చేరడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

ఆసుపత్రి ఇన్‌ఛార్జ్ డాక్టర్ బన్షీధర్ ఈ సంఘటనపై స్పందించారు. శిథిలావస్థకు చేరిన పాత భవనం గురించి అధికారులకు లేఖ రాసినట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. అయితే ఆసుపత్రిలోని సీసీటీవీ లో రికార్డైన ఈ షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ఇండియా-నేపాల్ సరిహద్దులో ఉద్రిక్తత

## భారత సిబ్బందిపై రాళ్లదాడి చేసిన నేపాలీలు

**ఇండియా:** ఇండియా-నేపాల్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తినట్లు ఆలస్యంగా వెల్లడైంది. సరిహద్దులో భద్రతా విధులు నిర్వహిస్తున్న ఎస్ఎస్‌బీ (సశస్త్ర సీమా బల్)కు చెందిన సిబ్బందిపై నేపాల్‌కు చెందిన కొందరు గ్రామీణులు రాళ్ల దాడి చేశారు. ఈ ఘటన ఆగస్టు 2న జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలివి. ఇండియా-నేపాల్ సరిహద్దు అయిన బిహార్‌లోని వెస్ట్ చంపారన్ వద్ద ఎస్ఎస్‌బీ సిబ్బంది, ఉన్నతాధికారులు భద్రతా విధులు నిర్వహిస్తున్నారు. జూలై 31న సరిహద్దులో నేపాల్ వైపు ఉన్న సుస్తా గ్రామస్తులు మట్టితో ఒక నిర్మాణం చేపట్టారు. అయితే, అది నేపాల్ వైపు నుంచి ఇండియాలోకి వచ్చింది. అంటే, ఇండియా భూభాగంలో ఆ నిర్మాణం చేపట్టారు. దీనిపై ఎస్ఎస్‌బీ



దళాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. దీంతో ఈ అంశంపై ఇటు భారత సిబ్బంది, అటు నేపాల్ ఆర్మ్‌డ్ ఫోర్స్ కలిసి చర్చించి, ఒక ఒప్పందానికి వచ్చారు. ఆ నిర్మాణాన్ని ఆపేయాలని నిర్ణయించారు. అయితే, అక్కడ ఏ నిర్మాణం చేపట్టకూడదనే ఒప్పందం ఉన్నప్పటికీ, మళ్లీ కొందరు నేపాల్ గ్రామస్తులు ఆగస్టు 2న తిరిగి నిర్మాణం ప్రారంభించారు. దీన్ని ఎస్ఎస్‌బీకి చెందిన భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. ఈ క్రమంలో నేపాల్‌కు చెందిన గ్రామస్తులు భారత సిబ్బందిపైకి రాళ్లు రువ్వారు. దాదాపు 150 నుంచి 200 మంది గ్రామస్తులు కలిసి భారత సిబ్బందిపైకి రాళ్లు, కర్రలతో దాడికి యత్నించారు. ఈ నేపథ్యంలో నేపాల్ గ్రామస్తులపై ఎస్ఎస్‌బీ, రాంపూర్వ, 21వ బెటాలియన్ కమాండర్‌కు చెందిన ఉన్నతాధికారి అవ్దేష్ కుమార్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తమపై నేపాల్ గ్రామస్తులు దాడికి దిగారని ఆరోపిస్తూ వాల్మీకి నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీనిపై విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

# విడాకులు మంజూరు చేసే అధికారం మతపరమైన

## సంస్థలకు లేదు మధ్యప్రదేశ్ హైకోర్టు

**మధ్యప్రదేశ్:** మసీదు కమిటీ ఫత్వా పై మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వివాహాన్ని రద్దు చేసే అధికారం ఏ మతపరమైన సంస్థలు, కమిటీలు, లేదా మిషనరీలకు లేదని స్పష్టంచేసింది. కేవలం మసీదు కమిటీ జారీచేసిన ఫత్వా ఆధారంగా వివాహ బంధం రద్దు అయినట్లు పరిగణించలేమని తేల్చిచెప్పింది. చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించి రాజ్యాంగబద్ధమైన ఫ్యామిలీ కోర్టుల ద్వారానే విడాకులు పొందాల్సి ఉంటుందని న్యాయస్థానం పేర్కొన్నది.ఈ మేరకు జస్టిస్ వివేక్ జైన్ ధర్మాసనం తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భోపాల్ 'దారుల్-దఫా మసాజిద్ కమిటీ' జారీ చేసిన ఫత్వా ఆధారంగా తన వివాహ బంధం రద్దు అయినట్లు ప్రకటించాలని కోరిన ఓ భర్త అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది. ఫత్వాకు స్వతంత్రంగా చట్టపరమైన గుర్తింపు లేదని, అది కోర్టు తీర్పునకు ప్రత్యామ్నాయం కాదని స్పష్టంచేసింది. వివాహం రద్దు వంటి అంశాల్లో తుది నిర్ణయం తీసుకునే అధికారం




కేవలం కోర్టులకే ఉంటుందని వెల్లడించింది. అయితే విడాకులు కోరే వ్యక్తికి చట్టప్రకారం సంబంధిత ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించి విడాకులు పొందే హక్కు ఉంటుందని హైకోర్టు స్పష్టంచేసింది. వివాహ రద్దు పిటిషన్ దాఖలు చేస్తే, దానిని సంబంధిత కోర్టు నిబంధనల ప్రకారం విచారిస్తుందని పేర్కొన్నది. కాగా ఈ తీర్పు మతపరమైన ఫత్వాల చట్టబద్ధత, వివాహ రద్దు ప్రక్రియపై కీలకమైన స్పష్టతను ఇచ్చిందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# సమ్మె విరమించిన రెసిడెంట్ డాక్టర్స్

## బాంబే హైకోర్టు ఆదేశాలతో నిర్ణయం

**మహారాష్ట్ర:** మహారాష్ట్రలో రెసిడెంట్ డాక్టర్స్ చేపట్టిన సమ్మెను నుంచి విరమించారు. బాంబే హైకోర్టు ఆదేశాలతో సమ్మె విరమిస్తున్నట్లు ఈ సంఘ సభ్యులు తెలిపారు. సీసీఎంపీ కోర్సును రద్దు చేయాలని కోరుతూ డాక్టర్లు నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే. హోమియోపతిక్ డాక్టర్లు సీసీఎంపీ (సర్టిఫికెట్ కోర్స్ ఇన్ మోడర్న్ ఫార్మకాలజీ) కోర్సు చదివేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అనుమతి ఇచ్చింది. అంటే, హోమియోపతి డాక్టర్లు ఈ కోర్సు పూర్తి చేస్తే ఆధునిక, అల్లోపతి వైద్యంపై పట్టు సాధిస్తారు. వారికి ఈ కోర్సు ద్వారా అల్లోపతి వైద్యానికి సంబంధించిన ప్రాథమిక అంశాల్లో శిక్షణ ఇస్తారు.దీంతో వీరు కూడా ఇతర అల్లోపతి డాక్టర్లలాగే వైద్యం చేసేందుకు అనుమతి పొందుతారు. వీరికి రిజిస్ట్రేషన్ కూడా లభిస్తుంది. అయితే, దీన్ని అల్లోపతి డాక్టర్లు వ్యతిరేకిస్తున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రెసిడెంట్ డాక్టర్స్ నిరసనకు దిగారు. ఎంఏఆర్‌డీ (మహారాష్ట్ర




అసోసియేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్) ఆధ్వర్యంలో, రాష్ట్రంలోని 32 ప్రభుత్వ ఆస్పత్రుల సిబ్బంది ఆగష్టు 5, బుధవారం అర్ధరాత్రి నుంచి నిరంతర సమ్మెకు దిగారు. ఆస్పత్రుల్లో ఓపీ సేవల్ని, ఇతర సేవల్ని నిలిపివేశారు. అత్యవసర సేవలు మాత్రమే కొనసాగుతున్నాయి. అయితే, ఈ అంశంపై బాంబే హైకోర్టు గురువారం స్పందించింది. డాక్టర్ల సమ్మెపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సమ్మె కాలానికి వేతనాలు నిలిపివేస్తామని హెచ్చరించింది. ఇదే సమయంలో వెంటనే సమ్మె విరమించాలని సూచించింది.మధ్యాహ్నం భోజన విరామం తర్వాత డాక్టర్లు పూర్తిగా విధుల్లోకి చేరాలని ఆదేశించింది. దీంతో గురువారం మధ్యాహ్నం నుంచి సమ్మె విరమిస్తున్నట్లు ఎంఏఆర్‌డీ ప్రతినిధులు ప్రకటించారు. వెంటనే విధుల్లోకి చేరుతున్నామన్నారు. ఓపీ సహా అన్ని సేవల్ని యథావిధిగా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంఏఆర్‌డీ అధ్యక్షుడు డా.అధర్వ షిండే, ట్రెజరర్ డా.అమోల్ గీతే సహా ఇతర నాయకులు మాట్లాడుతూ.. తాము సమ్మె వెంటనే విరమిస్తున్నప్పటికీ.. సీసీఎంపీకి వ్యతిరేకంగా తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. తమ సభ్యులతో చర్చించిన తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

# 45 నిమిషాల పాటు ఎయిర్ గన్‌తో

## టెకీ కాల్పులు పోలీసులు అరెస్ట్





**బెంగళూరు:** ఐటీ సంస్థలో పని చేసే టెకీ మద్యం సేవించి హల్‌చల్ చేశాడు. మొబైల్ ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతూ ఆగ్రహం చెందాడు. అపార్ట్‌మెంట్ బాల్కానీ నుంచి ఎయిర్ గన్‌తో 45 నిమిషాల పాటు కాల్పులు జరిపాడు. అక్కడకు చేరుకున్న సెక్యూరిటీ గార్డుల వైపు కూడా కాల్పులు జరిపాడు. ఈ సమాచారం తెలుస్తున్న పోలీసులు ఆ టెకీని అరెస్ట్ చేశారు. కర్ణాటక రాజధాని బెంగళూరు శివారులోని అనెకల్‌లో ఈ సంఘటన జరిగింది. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన 40 ఏళ్ల అనురాగ్ తివారీ, బెంగళూరులోని సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఐటీ నిపుణుడిగా పని చేస్తున్నాడు. బందాపూర్ సమీపంలోని సిపానీ అపార్ట్‌మెంట్ కాంపెక్స్‌లోని ఒక ఫ్లాట్‌లో గత ఎనిమిది నెలలుగా అద్దెకు నివసిస్తున్నాడు.

కాగా, ఆ ఫ్లాట్‌లో అతిగా మద్యం సేవించిన అనురాగ్ తివారీ, మొబైల్ ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతూ పెద్దగా అరవసాగాడు. ఆ తర్వాత బాల్కనీలోకి వచ్చి ఎయిర్ గన్‌తో పెల్లెట్లను కాల్చడం ప్రారంభించాడు. పార్క్ చేసిన కార్లు, మెటల్ షీట్లను ఆ పెల్లెట్లు తాకాయి. కాల్పుల శబ్దం విన్న సెక్యూరిటీ గార్డులు పరుగున అక్కడకు చేరుకున్నారు. వారి వైపు కూడా తివారీ కాల్పులు జరుపడంతో భయాందోళన చెందారు.మరోవైపు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకున్నారు. సుమారు 45 నిమిషాల పాటు ఎయిర్ గన్‌తో కాల్పులు జరిపి హల్‌చల్ చేసిన అనురాగ్ తివారీని అరెస్ట్ చేశారు. నిందితుడు ఉపయోగించిన ఎయిర్ గన్, పెల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సూర్య నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.

# ప్రభుత్వంతో చర్చలకు సిద్ధమన్న జార్ఖండ్ విద్యార్థులు

## 11 మందితో బృందం ఏర్పాటు

**రాంచి:** జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ), ఇతర ప్రభుత్వ నియామక పరీక్షల్లో అక్రమాలపై ఆ రాష్ట్ర విద్యార్థులు పలు రోజులుగా నిరసనలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వంతో చర్చల కోసం 11 మందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. అయితే మీడియా ముందు బహిరంగంగా చర్చలు జరుగాలని డిమాండ్ చేస్తున్నారు. గత నెలలో నిర్వహించిన 14వ జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ) ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలపై ఆ రాష్ట్ర విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎస్ఆర్ డేటా ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే మూడవ




పక్షం సంస్థ నిర్వహించిన ఈ పరీక్షలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఆ పరీక్షను రద్దు చేయాలని, సీబీఐతో విచారణ జరుపాలని, జార్ఖండ్‌లోని పరీక్షా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.కాగా, 'జేపీఎస్సీ-జేఎస్ఎస్సీ రిఫార్మ్ మంచ్' ఆధ్వర్యంలో రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో గత 13 రోజులుగా విద్యార్థులు నిరసన తెలుపుతున్నారు. విద్యార్థి నాయకుడు దేవేంద్ర మహతో కూడా ఐదు రోజుల క్రితం నిరాహార దీక్ష ప్రారంభించారు. గురువారం నుంచి జార్ఖండ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడంతో విద్యార్థులు తమ నిరసనలను మరింత తీవ్రం చేశారు

# బ్యాంక్ ఆఫ్ బరోడాలో 206 ఖాళీలు

ప్రభుత్వ బ్యాంకుల్లో ప్రముఖ బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా (దీూదీ) 206 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రెగ్యులర్ ప్రాతిపదికన ఈ పోస్టులను భర్తీ చేయనున్నది.

**పోస్టులు, విభాగాలు**

చీఫ్ మేనేజర్, మేనేజర్, సీనియర్ మేనేజర్, ప్రొడక్ట్ మేనేజర్, టెక్నికల్ ఆఫీసర్, టెక్నికల్ సీనియర్ మేనేజర్, టెక్నికల్ మేనేజర్ పోస్టుల్లో నియామకాలు చేపట్టనున్నది బీవోబీ. డిజిటల్ బ్యాంకింగ్‌లో 19, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్‌లో 88, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీలో 16, సెక్యూరిటీలో 54, ఎంటర్‌ప్రైజ్




డేటా మేనేజ్‌మెంట్ ఆఫీస్‌లో 14, కార్పొరేట్ అకౌంట్స్ అండ్ ట్యాక్సేషన్ ప్లానింగ్‌లో 15 ఖాళీలు ఉన్నాయి.

# గర్భధారణ సమయంలో మహిళలు చేపలను తినవచ్చా వైద్యులు ఏం చెబుతున్నారు

గర్భధారణ అంటే ప్రతి మహిళ జీవితంలో అత్యంత కీలకమైన దశ. ఈ సమయంలో శరీరంలోనే కాకుండా ఆలోచనలు, జీవనశైలి, ఆహారపు అలవాట్లలో కూడా అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. తల్లి తీసుకునే ప్రతి ఆహారం ఆమె ఆరోగ్యంతోపాటు గర్భంలో పెరుగుతున్న శిశువు ఎదుగుదలపై కూడా ప్రభావం చూపుతుంది. అందుకే గర్భిణులు పోషకాహారం తీసుకోవడంతోపాటు, కొన్ని ఆహార పదార్థాలను పూర్తిగా దూరంగా ఉంచాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అలాంటి ఆహారాల గురించి వారు వివరిస్తున్నారు. గర్భిణులు అధికంగా మెర్క్యురీ (పాదరసం) ఉండే చేపలను తినకూడదు. మెర్క్యురీ శరీరానికి విషపూరితమైన లోహం. ఇది గర్భంలోని శిశువు మెదడు, నాడీ వ్యవస్థ అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. షార్క్, ట్యూనా, కింగ్ మాకెరెల్, స్వోర్డ్ ఫిష్ వంటి చేపల్లో మెర్క్యురీ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని గర్భధారణ సమయంలో వీలైనంత వరకు నివారించడం మంచిది. అలాగే పచ్చి చేపలతో తయారు చేసే సుషీ వంటి ఆహారాలను కూడా తీసుకోకూడదు. అయితే మెర్క్యురీ తక్కువగా ఉండే చేపలు ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలకు మంచి మూలం కావడంతో వైద్యుల సూచన మేరకు మితంగా తీసుకోవచ్చు.



**కెఫీన్ ఉండే పానీయాలు..**

కాఫీ, ఎనర్జీ డ్రింక్స్, కొన్ని రకాల శీతల పానీయాల్లో కెఫీన్ అధికంగా ఉంటుంది. గర్భిణులు కెఫీన్‌ను అధిక మోతాదులో తీసుకోవడం మంచిది కాదు. కెఫీన్ సులభంగా ప్లాసెంటా ద్వారా గర్భంలోని శిశువుకు చేరుతుంది. దీంతో శిశువు ఎదుగుదలపై ప్రభావం పడటంతోపాటు పుట్టినప్పుడు తక్కువ బరువుతో జన్మించే ప్రమాదం పెరుగుతుంది. మైదాతో తయారయ్యే ప్రాసెస్డ్ జంక్ ఫుడ్, అధికంగా నూనెలో వేయించిన పదార్థాలు, ప్రిజర్వేటివ్‌లు, కృత్రిమ పదార్థాలు కలిగిన ఆహారాలను కూడా గర్భిణులు దూరంగా ఉంచాలి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలను అందించకపోగా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ప్యాక్ చేసి విక్రయించే పండ్లు, సలాడ్లు కూడా గర్భిణులకు సురక్షితమైనవి కావని నిపుణులు చెబుతున్నారు. వీటిలో నిల్వకాలాన్ని పెంచేందుకు ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు, ఇతర కృత్రిమ పదార్థాలు ఉండే అవకాశం ఉంటుంది. ఇవి గర్భంలోని శిశువు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంటుంది.

**సాల్మోనెల్లా బారిన పడే ప్రమాదం..**

పచ్చి గుడ్లు లేదా పూర్తిగా ఉడకని గుడ్లను కూడా గర్భధారణ సమయంలో తీసుకోకూడదు. వీటిలో సాల్మోనెల్లా అనే బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంటుంది. దీని వల్ల కడుపు నొప్పి, వికారం, వాంతులు, జ్వరం వంటి ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అరుదుగా ఈ ఇన్‌ఫెక్షన్ గర్భాశయ సంకోచాలను ప్రేరేపించి నెలలు నిండక ముందే ప్రసవం లేదా గర్భస్రావానికి దారితీస్తుంది. పచ్చి గుడ్లతో తయారయ్యే మయోనైస్, కొన్ని సలాడ్ డ్రెస్సింగ్స్, కేక్ ఐసింగ్, సగం ఉడికించిన గుడ్లు వంటి ఆహారాలను కూడా నివారించడం మంచిది. మొలకెత్తిన గింజలు ఆరోగ్యకరమైనవే అయినప్పటికీ, వాటిని పచ్చిగా తినడం గర్భిణులకు మంచిది కాదు. పచ్చి మొలకల్లో కూడా సాల్మోనెల్లా వంటి బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంటుంది. అయితే బాగా ఉడికించిన తర్వాత వాటిని తీసుకోవడం సురక్షితంగా చెప్పవచ్చు. గర్భధారణ సమయంలో మద్యం సేవించడం పూర్తిగా మానేయాలి. మద్యం గర్భస్రావం ప్రమాదాన్ని పెంచడమే కాకుండా గర్భంలోని శిశువు మెదడు అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందువల్ల గర్భధారణ కాలంలో మద్యం ఎంత తక్కువ మోతాదులోనైనా సరే తీసుకోకుండా ఉండటం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.

# రాగి జావతో షుగర్ నియంత్రణే కాదు ఇంకా ఎన్ని లాభాలో తెలుసా



రాగి జావ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు ఉంటాయి. క్యాల్షియం ఐరన్ మెగ్నీషియం ప్రోటీన్లు, ఫైబర్ తోపాటు విటమిన్ దీ1, దీ2 వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. ఉదయాన్నే రాగి జావ తాగితే ఎంతో మంచిదని షుగర్ రోగులకు వైద్యులు సూచిస్తుంటారు. కేవలం షుగర్ రోగు లే కాదు, ఎవరైనా రాగి జావతో రోజును ప్రారంభిస్తే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఎముకలకు బలం**

రాగిలో అధికంగా ఉండే క్యాల్షియం ఎముకల ఆరోగ్యానికి ఎంతో అవసరం. క్రమం తప్పకుండా రాగి జావ తాగడంవల్ల ఎముకలు బలపడతాయి. ముఖ్యంగా పిల్లలు, మహిళలు, వృద్ధులకు ఇది చాలా ఉపయోగకరం. ఎముకల బలహీనత సమస్యలను తగ్గించడంలో ఇది సాయపడుతుంది.

**రోగనిరోధకత**

రాగిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తగ్గిస్తాయి. దాంతో ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది. శరీర రోగనిరోధక వ్యవస్థ బలపడటానికి రాగి జావ సహాయపడుతుంది.

**జీర్ణశక్తి**

రాగి జావలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తగ్గించి, పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోజూ తీసుకుంటే జీర్ణవ్యవస్థ సజావుగా పని చేస్తుంది.

**షుగర్ నియంత్రణ**

రాగిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటంవల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా సహాయపడుతుంది. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు దీన్ని ఆహారంలో చేర్చుకుంటారు.

**బరువు నియంత్రణ**

రాగి జావలో ప్రొటీన్, ఫైబర్ ఎక్కువగా ఉండటంవల్ల ఎక్కువసేపు ఆకలి అనిపించదు. కడుపు నిండిన భావన కలుగుతుంది. దాంతో ఆహారం అధికంగా తీసుకోకుండా ఉంటారు. ఫలితంగా బరువు నియంత్రణ జరుగుతుంది.

# టైగర్ నట్స్ గురించి మీకు తెలుసా ఇవి అందించే లాభాలు బోలెడు

ఇటీవలి కాలంలో ఆరోగ్యకరమైన ఆహారాలపై ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. అలాంటి సూపర్‌ఫుడ్స్‌లో టైగర్ నట్స్ కూడా ఒకటి. పేరు వింటే ఇవి గింజలని అనిపించినా, వాస్తవానికి ఇవి సైపెరస్ ఎస్క్యులెంటస్ అనే మొక్కకు చెందిన దుంపలు. స్పెయిన్‌లో విస్తృతంగా సాగు చేసే ఈ దుంపలను ఔషధ గుణాల కోసం కూడా ఉపయోగిస్తారు. వీటిని కాల్చి లేదా తేనెతో కలిపి తింటారు. అలాగే చర్మ సంరక్షణ ఉత్పత్తుల్లో కూడా టైగర్ నట్స్‌కు ప్రత్యేక స్థానం ఉంది. వీటిలో ఉండే పోషకాలు శరీరానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. టైగర్ నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఏర్పడే హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలు దెబ్బతిని అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఈ ఆక్సిడేటివ్ నష్టాన్ని తగ్గించి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.



**చర్మ సంరక్షణకు..**

చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో కూడా టైగర్ నట్స్ ఉపయోగపడతాయి. వీటిలో ఉండే ఒలేయిక్ యాసిడ్ చర్మానికి తగిన పోషణను అందించి, బాహ్య కాలుష్యం వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు శరీరానికి అవసరమైన కొవ్వు ఆమ్లాలను అందిస్తాయి. విటమిన్ ఇ సమృద్ధిగా ఉండటం వల్ల చర్మం త్వరగా ముడతలు పడకుండా కాపాడటంలో దోహదపడతాయి. ఎగ్జిమా వంటి కొన్ని చర్మ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో కూడా ఇవి ఉపయోగకరంగా ఉంటాయి. టైగర్ నట్స్‌లో పీచు పదార్థం కూడా సమృద్ధిగా ఉంటుంది. సుమారు 30 గ్రాముల టైగర్ నట్స్‌లో దాదాపు 10 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఈ ఫైబర్ జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడంతోపాటు శరీరంలోని వ్యర్థాలు, కొవ్వు, విషపదార్థాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగించడంతో బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి ఉపయోగపడతాయి. అలాగే గుండె ఆరోగ్యం, మధుమేహ నియంత్రణకు కూడా ఫైబర్ మేలు చేస్తుంది.

**ఆవు పాలకు ప్రత్యామ్నాయంగా..**

టైగర్ నట్స్‌తో తయారు చేసే పాలు ఆవు పాలకు మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు. శాకాహార జీవనశైలిని అనుసరించే వారు, అలాగే లాక్టోస్ అసహనంతో బాధపడేవారు వీటిని తీసుకోవచ్చు. వీటిలో ఉండే విటమిన్ ఇ, విటమిన్ సి రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. టైగర్ నట్స్‌లో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు కూడా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచి, కొన్ని రకాల బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడే సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. మధుమేహంతో బాధపడేవారికి కూడా టైగర్ నట్స్ మంచి స్నాక్‌గా ఉపయోగపడతాయి. వీటిలో ఉండే ఇన్‌సాల్యుబుల్ ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా నియంత్రించడంలో దోహదపడుతుంది.

**పోషకాలు ఇవే..**

టైగర్ నట్స్‌లోని ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా శరీరంలో మంచి, చెడు కొలెస్ట్రాల్ మధ్య సమతుల్యతను కాపాడటానికి ఉపయోగపడుతుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి కూడా టైగర్ నట్స్ మేలు చేస్తాయి. ఇవి ప్రీబయోటిక్‌లా పనిచేసి పేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియాకు ఆహారంగా నిలుస్తాయి. దీంతో జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. క్రమంగా ఆహారంలో చేర్చుకుంటే గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. తగిన మోతాదులో తీసుకుంటే విరేచనాల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు. పోషక విలువల విషయానికి వస్తే.. 30 గ్రాముల టైగర్ నట్స్‌లో సుమారు 120 కేలరీల శక్తి, 19 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 2 గ్రాముల ప్రోటీన్, 7 గ్రాముల కొవ్వు, 10 గ్రాముల ఫైబర్, 1.8 మిల్లీగ్రాముల ఐరన్, 20 మిల్లీగ్రాముల మెగ్నీషియం, 1.1 మిల్లీగ్రాముల జింక్, 215 మిల్లీగ్రాముల పొటాషియం, కొద్దిపాటి విటమిన్ బి6 లభిస్తాయి. ఈ పోషకాలు శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

# రోజ్ వాటర్‌తో చర్మ సంరక్షణ ఇలా ముఖం కాంతివంతంగా మారుతుంది



రోజ్ వాటర్ (గులాబీ నీరు) అంటే గులాబీ రేకులను నీటిలో నానబెట్టి తయారు చేసే సువాసనభరితమైన సహజ ద్రావణం. భారతీయ ఇళ్లలో ఎన్నో ఏళ్లుగా దీనిని చర్మ సంరక్షణ కోసం ఉపయోగిస్తున్నారు. అయితే చర్మానికే కాకుండా కళ్ల ఆరోగ్యాన్ని కాపాడడంలో కూడా రోజ్ వాటర్ ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతు న్నారు. ఇందులో ఉండే యాంటీ సెప్టిక్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు దుమ్ము, కాలుష్యం వల్ల కళ్లకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే కళ్ల కోసం ప్రత్యేకంగా తయారైన, శుభ్రత ప్రమాణాలు పాటించిన రోజ్ వాటర్ మాత్రమే ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి. కళ్ల కింద ఏర్పడే నల్లటి వలయాలను తగ్గించడంలో రోజ్ వాటర్ ఉపయోగపడుతుంది. ఇందుకోసం రెండు టేబుల్ స్పూన్ల చల్లని పాలను, రెండు టేబుల్ స్పూన్ల చల్లని రోజ్ వాటర్‌తో కలిపి, ఆ మిశ్రమంలో దూదిని ముంచి కళ్ల కింద ఉంచాలి. సుమారు 20 నుంచి 25 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల మంచి ఫలితాలు కనిపించే అవకాశం ఉంటుంది.

**కంప్యూటర్ ముందు ఎక్కువ సేపు కూర్చుంటే..**

కంప్యూటర్ లేదా ల్యాప్‌టాప్ ముందు ఎక్కువసేపు పని చేయడం వల్ల కళ్లలో అలసట, ఒత్తిడి, స్వల్ప మంట వంటి సమస్యలు కనిపిస్తాయి. అలాంటి సమయంలో సాధారణ నీటిలో కొన్ని చుక్కల చల్లని రోజ్ వాటర్ కలిపి, కళ్లను మూసుకుని ఆ నీటితో ముఖం, కళ్ల చుట్టూ శుభ్రం చేసుకోవడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుంది. దుమ్ము, ధూళి, కాలుష్యం కారణంగా కళ్లలో అసౌకర్యం కలగడం సాధారణమే. అలాంటి పరిస్థితుల్లో రోజ్ వాటర్‌ను ఉపయోగించడం వల్ల కళ్లలోని మలినాలు తొలగేందుకు కొంతవరకు సహాయపడుతుంది. అనంతరం చల్లని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం మంచిది.

**కళ్లలో మంట, చిరాకు ఉంటే..**

కళ్లలో మంట, చికాకు లేదా స్వల్ప ఇర్రిటేషన్ ఉన్నప్పుడు రోజ్ వాటర్ ఉపశమనం కలిగిస్తుంది. కొన్ని చుక్కల రోజ్ వాటర్ ఉపయోగించి కళ్లను కొద్దిసేపు మూసుకుని విశ్రాంతి తీసుకుంటే చల్లదనాన్ని అందించి అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే కళ్లలో నేరుగా ఏదైనా ద్రావణాన్ని వేయడానికి ముందు జాగ్రత్త అవసరం. కళ్ల కోసం ప్రత్యేకంగా తయారైన స్టెరైల్ రోజ్ వాటర్ మాత్రమే ఉపయోగించాలి. కళ్లలో తీవ్రమైన మంట, నొప్పి, ఎర్రబారడం లేదా చూపు మందగించడం వంటి లక్షణాలు ఉంటే స్వయంగా చికిత్స చేయకుండా వెంటనే నేత్ర వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

## హనీ చిల్లీ ఆలూ ఇలా చేస్తే ఆ రుచే వేరుగా



**కావలసిన పదార్థాలు:** ఆలుగడ్డలు– రెండు (పొట్టుతీసి ముక్కలుగా కట్‌చేసి, నూనెలో వేయించినవి), మొక్కజొన్న పిండి – నాలుగు స్పూన్లు, కారం – స్పూను, ఉల్లి కాడలు – వేయించినవి, వెల్లుల్లి పేస్టు – స్పూను, క్యాప్సికమ్ – ఒకటి (ముక్కలుగా కట్‌చేయాలి), తేనె – రెండు స్పూన్లు, సోయాసాస్ – పావు స్పూను, తెల్ల నువ్వులు – మూడు స్పూన్లు, చిల్లీ సాస్ – రెండు స్పూన్లు, ఉప్పు, నూనె – తగినంత.

**తయారుచేసే విధానం:** ఓ బాణలిలో మొక్కజొన్న పిండి, వెల్లుల్లి పేస్టు, ఉల్లి కాడలు వేసి, బాగా కలిపి ఓ నిమిషం పాటు వేయించాలి.

క్యాప్సికమ్ ముక్కలు, తేనె, ఉప్పు, సోయా సాస్, చిల్లీ సాస్ వేసి మూడు నిమి షాలు ఉడికించాలి. తరవాత వేయించిన ఆలూ, నువ్వుల గింజల్ని కలిపితే సరి.

## సొరకాయ రసం తాగే ముందు జాగ్రత్త ఈ తప్పు చేయకండి

ఇటీవల ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించే వారు సహజ పానీయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. వాటిలో సొరకాయ రసం కూడా ఒకటి. తక్కువ కేలరీలు, అధిక నీటి శాతం, పీచు, విటమిన్లు, ఖనిజాలతో కూడిన సొరకాయ రసం జీర్ణక్రియను మెరుగుపరచడం, బరువు నియంత్రణకు తోడ్పడటం, శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో ఉపయోగపడుతుంది. అయితే, దీనిని మితంగా మాత్రమే తీసుకోవాలిసొరకాయ రసం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

**జీర్ణక్రియకు మేలు**

సొరకాయలో పీచు ఎక్కువగా ఉంటుంది. ఇది ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడుతుంది.

**బరువు తగ్గడంలో సహాయపడుతుంది**




సొరకాయలో కేలరీలు తక్కువగా, నీటి శాతం ఎక్కువగా ఉండటంతో ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువగా తినాలనే కోరిక తగ్గుతుంది.

**గుండె ఆరోగ్యానికి మంచిది**

సొరకాయలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. సమతుల్య ఆహారం, వ్యాయామంతో పాటు తీసుకుంటే గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## వర్షాకాలంలో విద్యుత్ భద్రత తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన జాగ్రత్తలు

వర్షాకాలంలో పిడుగులు, భారీ వర్షాలతో పాటు విద్యుత్ ప్రమాదాల ముప్పు కూడా ఎక్కువగా ఉంటుంది. తడి గోడలు, పాడైన వైరింగ్, సరైన ఎర్తింగ్ లేకపోవడం, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకడం వంటి కారణాలతో విద్యుత్ షాక్‌లు తగిలే ప్రమాదం ఉంటుంది. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి, కొన్నిసార్లు ప్రాణనష్టానికీ దారితీయవచ్చు.

**తడి చేతులతో తాకడం ప్రమాదకరం**

వర్షాల కారణంగా ఇంటి గోడల్లో తేమ చేరుతుంది. ఆ తేమ స్విచ్‌బోర్డులు లేదా విద్యుత్ వైరింగ్‌కు చేరితే షార్ట్ సర్క్యూట్‌లు జరిగే అవకాశం పెరుగుతుంది. అలాగే ఫ్రిజ్, వాషింగ్ మెషీన్, గీజర్ వంటి విద్యుత్ పరికరాలను తడి చేతులతో తాకడం కూడా ప్రమాదకరం.

ఇంట్లో సరైన ఎర్తింగ్ వ్యవస్థ లేకపోయినా విద్యుత్ ప్రమాదాలు సంభవించవచ్చు. సాధారణంగా ఎర్తింగ్ అదనపు విద్యుత్ ప్రవాహాన్ని భూమిలోకి పంపి మనల్ని రక్షిస్తుంది. ఎర్తింగ్‌లో లోపం ఉంటే విద్యుత్ పరికరాల్లోనే ప్రవాహం ఉండిపోయి షాక్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.





# కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు గాయం

## ఆందోళనలో అభిమానులు

టీమిండియాను గాయాలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, సాయి సుదర్శన్ వంటి ప్లేయర్లు గాయాల కారణంగా సిరీస్‌కు దూరంగా ఉన్నారు. ఈ క్రమంలోనే భారత క్రికెట్ జట్టుకు మరో దెబ్బ తగిలేలా కనిపిస్తోంది. భారత క్రికెట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు గాయమైనట్లు తెలుస్తోంది. దీంతో టీమిండియా అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే...

శ్రీలంక, భారత్ మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరగనున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 15న ప్రారంభంకానున్న తొలి మ్యాచ్ కోసం ఇవాళ(గురువారం) కొలంబోలో టీమిండియా




ఆటగాళ్లు ప్రాక్టీస్ చేస్తుండగా భారత జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయపడ్డాడు. నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ఓ పేసర్ వేసిన బంతి గిల్ కుడి బొటనవేలికి బలంగా తగిలింది. దీంతో తీవ్ర నొప్పితో విలవిల్లాడిన అతడికి వెంటనే ఫిజియో చికిత్స అందించారు. అయితే గాయం తీవ్రమైనది కాకపోవడంతో కొద్దిసేపటి తర్వాత గిల్ మళ్లీ బ్యాటింగ్ ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇక్కడ మరో ఘటన చోటు చేసుకుంది. ఫీల్డింగ్ డ్రిల్స్ సమయంలో స్లిప్స్‌లో క్యాచ్‌లు పట్టడంపై ప్రాక్టీస్ చేస్తుండగా అతడి కుడి చేతికి మరోసారి గాయమైంది. దీంతో ఫిజియో ఐస్ ప్యాక్‌తో చికిత్స అందించారు. అనంతరం కూడా నొప్పి తగ్గకపోవడంతో గిల్ మైదానం వీడినట్లు తెలుస్తోంది. ఇక గిల్ గాయంపై టీమిండియా అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఓ దిగ్గజం చెప్పాడు బంతిని ఆడేంతవరకూ లేవొద్దని

శ్రీలంక పర్యటనను విజయంతో ఆరంభించాలని భారత జట్టు పక్కాగా సన్నద్ధమవుతోంది. ఆగస్టు 9వ తేదీ నుంచి టెస్టు సిరీస్ మొదలు కానున్నందున భారీ స్కోర్‌పై కన్నేశాడు ఓపెనర్ యశస్వీ జైస్వాల్ లంకతో గాలే స్టేడియంలో టెస్టుకు ముందు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి నేర్చుకున్న ఫీల్డింగ్ పాఠంను పంచుకున్నాడీ ఈ ఓపెనర్. 'ఒక దిగ్గజం చెప్పారు. బంతిని ఆడేంతవరకూ లేవొద్దని అని ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ పెట్టాడీ యువకెరటం. గాలేలో తొలి టెస్టుకు ముందు భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టాడు. గురువారం ఫీల్డింగ్ సెషన్‌లో పాల్గొన్న యశస్వీ.. క్యాచ్‌లు పట్టడం సాధన చేశాడు. అనంతరం అతడు.. మాజీ సారథి రోహిత్ శర్మ తనను హెచ్చరించడం స్టంప్ మైక్‌లో రికార్డైందని సోషల్ మీడియా పోస్ట్ ద్వారా వెల్లడించాడు యశస్వీ. బోర్డర్ -- గవాస్కర్




ట్రోఫీ 2024-25 సమయంలో రోహిత్ చెప్పిన ఫీల్డింగ్ పాఠాన్ని ఇప్పటికీ మరువను అని పేర్కొన్నాడీ ఓపెనర్. ఒక దిగ్గజం చెప్పారు. బంతిని ఆడకముందే లేవొద్దని అని అతడు కొన్ని ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు.

**అసలేం జరిగిందంటే..**

రెండేళ్ల క్రితం భారత్, ఆస్ట్రేలియా జట్లు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తలపడ్డాయి. అప్పుడు మ్యాచ్ సమయంలో యశస్వీ ఫార్వార్డ్ షార్ట్ లెగ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నాడు. క్రీజులో ఉన్న స్టీవెన్ స్మిత్ బంతిని ఆడకముందే యశస్వీ పైకి లేచాడు. దాంతో, అప్పటి కెప్టెన్ రోహిత్ శర్మకు చిర్రెత్తుకొచ్చింది. 'అరే.. నువ్వు ఏమైనా గల్లీ క్రికెట్ ఆడుతున్నావా. అలానే ఉండు. బ్యాటర్ బంతిని ఆడేంత వరకూ లేవొద్దు అని రోహిత్ నన్ను హెచ్చరించాడు' అని యశస్వీ వెల్లడించాడు. ఇప్పటి వరకూ 29 మ్యాచుల్లో 2,535 రన్స్ కొట్టిన యశస్వీ.. శ్రీలకంతో రెండు టెస్టు సిరీస్‌లోనూ పరుగుల వరద పారించాలని భావిస్తున్నాడు.

## టీ20 క్రికెట్ చాలా మారింది

# నా 'ఆల్‌టైమ్ రికార్డు'ను వైభవ్ బ్రేక్ చేస్తాడు

అంతర్జాతీయ క్రికెట్‌లోనూ సత్తా చాటుతున్న వైభవ్ సూర్యవంశీ ఇప్పటికే తానెంత ప్రమాదకరమో చాటుకున్నాడు. జింబాబ్వే పర్యటనలో విజయవంతమైన ఈ కుర్రాడు భవిష్యత్‌లో ఎన్నో రికార్డులు బద్దలు కొట్టేయడం పక్కా అంటున్నారు విశ్లేషకులు. పొట్టి క్రికెట్‌లో పిడుగల్లే చెలరేగే వైభవ్ టీ20ల్లో అత్యధిక స్కోర్ రికార్డును అధిగమించడం ఖాయమని చెబుతున్నాడు జోస్ బట్లర్(జీశీం దీబ్‌శ్రీవతీ). ఎవరో ఒకరు నా రికార్డును అధిగమిస్తారు. అయితే.. అందుకు వైభవ్‌కే ఎక్కువ అవకాశముంది అని అంటున్నాడీ ఇంగ్లండ్ మాజీ కెప్టెన్.టీ20ల్లో తుఫాన్ బ్యాటింగ్‌తో అలరిస్తున్న వైభవ్ సూర్యంశీ ఆటకు జోస్ బట్లర్ ఫిదా అవుతున్నాడు. విధ్వంసక ఓపెనర్‌గా ఎన్నో ధనాధన్ ఇన్నింగ్స్‌లు ఆడిన బట్లర్.. ది హండ్రెడ్ లీగ్‌లో మెరుపు అర్ధ శతకం బాదాడు. దాంతో, టీ20ల్లో కీరన్ పొలార్డ్ పేరిట ఉన్న అత్యధిక పరుగుల రికార్డును



పట్టేశాడీ మాజీ కెప్టెన్. ప్రస్తుతం బట్లర్ ఖాతాలో 14,833కు పైగా రన్స్ ఉన్నాయి. అయితే.. తన రికార్డు ఏమంత పదిలం కాదని, భవిష్యత్‌లో ఎవరో ఒకరు తనను అధిగమిస్తారని చెప్పాడీ డాషింగ్ బ్యాటర్. 'ఎందరో ఉండగా టీ20ల్లో అత్యధిక పరుగులు చేయడం చాలా మంచి విషయం. అయితే.. ఏదో ఒకరోజు ఒకరు.. బహుశా వైభవ్ సూర్యవంశీనే నా ఆల్‌టైమ్ రికార్డును అధిగమించవచ్చు. ఈమధ్య కాలంలో క్రికెట్ చాలా మారింది. నన్నే తీసుకోండి.. ఒకసారి బాగా ఆడుతున్నా. ఒకసారి విఫలమవుతున్నా. గత కొన్ని వారాలుగా నేను బాగా ఆడుతున్నా. చెప్పాలంటే నా స్టయిల్ ఆటతో చెలరేగుతున్నా. క్రికెట్‌లో మనం రెండే చేయగలం. ఒకటి వీడ్కోలు పలకడం. రెండోది మన లోపాలను సరిచేసుకొని ఫామ్ అందుకోవడం' అని స్కై స్పోర్ట్స్‌తో వెల్లడించాడు 34 ఏళ్ల బట్లర్.ప్రస్తుతం టీ20ల్లో బట్లర్ 14,833 రన్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మాజీ ఆటగాళ్లు పొలార్డ్ 14,803, క్రిస్ గేల్ 14,562 పరుగులు, అలెక్స్ హేల్స్ 14,449, డేవిడ్ వార్నర్ 14,284 రన్స్ సాధించారు. వైభవ్ విషయానికొస్తే.. ఫ్రాంచైజీ, అంతర్జాతీయ టీ20ల్లో ఈ చిచ్చరపిడుగు 40 ఇన్నింగ్స్‌ల్లోనే ఏకంగా 1,670 పరుగులు బాదేశాడు.

## దక్షిణాఫ్రికా పర్యటనలో

# కీలక మార్పు పూర్తి షెడ్యూల్ ఇదే



లార్డ్స్ టెస్టులో ఘన విజయంతో జోరు మీదున్న భారత మహిళల జట్టు మళ్లీ బిజీ కానుంది. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్‌లో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లనుంది టీమిండియా. అయితే.. ముందుగా అనుకున్న వన్డేలు, ఏకైక టెస్టుకు అదనంగా టీ20 సిరీస్‌ను చేర్చింది క్రికెట్ సౌతాఫ్రికా. ఈ విషయాన్ని గురువారం సఫారీ బోర్డు అధికారికంగా వెల్లడించింది. పటిష్టమైన టీమిండియాతో మూడు ఫార్మాట్ల సిరీస్ నిర్వహించడం తమ దేశ క్రికెట్‌కు మరింతగా ఉపయోగపడుతుందని సీఎస్ఏ భావిస్తోంది.డిసెంబర్‌లో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లనున్న భారత జట్టు మూడు ఫార్మాట్ల సిరీస్ ఆడనుంది. తొలుత బీసీసీఐ, సీఎస్ఏ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఏకైక టెస్టు, ఆపై వన్డే సిరీస్‌తో పర్యటన ముగియాలి. కానీ, ఈ రెండు ఫార్మట్లకు అదనంగా టీ20 సిరీస్‌ను కలిపింది క్రికెట్ దక్షిణాఫ్రికా. బీసీసీఐ అందుకు అమోదించడంతో ఈ విషయాన్ని గురువారం వెల్లడించింది సీఎస్ఏ. భారత జట్టుతో మ్యాచ్‌లకు ప్రేక్షకాదరణ నేపథ్యంలో మూడు టీ20ల సిరీస్‌ను ఆడించాలని నిర్ణయించింది ఆ దేశ బోర్డు. దాంతో, వన్డే సిరీస్ అనంతరం పొట్టి క్రికెట్‌లో తలపడనున్నాయి

# అగార్కర్ వైదొలగక తప్పదా

జాతీయ సీనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్‌పై ప్రస్తుతం తీవ్ర చర్చ నడుస్తోంది. వచ్చేనెలలో చీఫ్ సెలెక్టర్‌గా అతడి పదవీ కాలం ముగుస్తోంది. వాస్తవంగా అగార్కర్ పదవీకాలం గత జూన్‌లోనే ముగిసింది. కానీ బీసీసీఐ అతడికి మూడు నెలలు పొడిగింపు ఇచ్చింది. పరిస్థితులన్నీ సాధారణంగా ఉంటే వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచ కప్ వరకూ అజిత్ కొనసాగేవాడే. కానీ సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మ వన్డేల నుంచి రిటైర్మెంట్ విషయమై ఇటీవల జరిగిన వివాదం అగార్కర్ పదవి పొడిగింపుపై బీసీసీఐని పునరాలోచనలో పడేసినట్టు సమాచారం. ఇంగ్లండ్‌తో లార్డ్స్‌లో జరిగిన వన్డేనే హిట్‌మ్యాన్‌కి చివరిదని, అనంతరం అతడు 50 ఓవర్ల ఫార్మాట్‌కు కూడా వీడ్కోలు పలకనున్నాడని పుంఖాను పుంఖాలుగా వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఆ మ్యాచ్‌లో సెంచరీ కొట్టిన రోహిత్ తన ఫామ్‌పై వస్తున్న విమర్శలకు గట్టిగా బదులిచ్చాడు. మొత్తంగా..రోహిత్ రిటైర్మెంట్ వివాదం ఆసాంతం అగార్కర్ చుట్టూనే తిరగడం గమనార్హం.తెరపైకి లక్ష్మణ్ పేరు: అగార్కర్‌కు మరోసారి పొడిగింపులేదనే వార్తల నేపథ్యంలో..మరి చీఫ్ సెలెక్టర్‌గా ఎవరనే అంశంపై




చర్చ బయలుదేరింది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఏ) హెడ్‌గా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్ పేరు బలంగా వినిపిస్తోంది. లక్ష్మణ్ ఎంపికే ఉత్తమంగా ఉంటుందని బీసీసీఐ పెద్దలు కూడా భావిస్తున్నట్టు తెలుస్తోంది. వీవీఎస్ అభిప్రాయాలను, సలహాలను సీనియర్లు రోహిత్, విరాట్ గౌరవిస్తారన్నది బోర్డు పెద్దల అభిప్రాయమట. మొత్తంగా..చీఫ్ సెలెక్టర్ విషయమై వచ్చేనెలలో జరిగే బీసీసీఐ వార్షిక సాధారణ సమావేశంలో బోర్డు నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. ఇక భారత జట్టుకు సంబంధించి లక్ష్మణ్ పేరు వినిపించడం ఇది తొలిసారేం కాదు. 2024లో ద్రవిడ్ హెడ్ కోచ్‌గా వైదొలిగాక..ఆ పదవికి లక్ష్మణ్ పేరు ప్రముఖంగా వినిపించింది.

## మ్యాచ్ జరుగుతుండగా పడిన పిడుగు

# ప్లేయర్ మృతి



దక్షిణ థాయ్‌లాండ్‌లో ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతుండగా ఊహించని పరిణామం చోటుచేసుకుంది. గోలోక్ ఎఫ్ఏ కప్-2026 సెమీఫైనల్ మ్యాచ్ జరుగుతుండగా, హఠాత్తుగా మైదానంలో పిడుగు పడింది. ఈ విషాదకర ఘటనలో సోఫ్యాన్(24) అనే ఫుట్‌బాల్ ప్లేయర్ మృతి చెందగా, మరో 12 మంది ఆటగాళ్లు తీవ్రంగా గాయపడ్డారు. పిడుగుపడిన దృశ్యాలు కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.పిడుగుపాటుకు మైదానంలోనే కుప్పకూలిన సోఫ్యాన్‌కు వైద్య బృందం సీపీఆర్ చేసేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే అతడు మరణించినట్లు తేలింది. ఇక పిడుగు పాటుకు గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దక్షిణ థాయ్‌లాండ్ సరిహద్దులో జరిగే ఫుట్‌బాల్ టోర్నమెంట్లలో ఇదే అతిపెద్ద టోర్నీ.

ఇందులో థాయ్‌లాండ్ సహా మలేషియా ఆటగాళ్లు కూడా తలపడుతుంటారు. అయితే మ్యాచ్‌కు ముందు భారీ వర్షం కురిసిందని స్థానికులు చెబుతున్నారు. వర్షం ఆగిపోవడంతో మ్యాచ్ నిర్వహించామని, ఇలా హఠాత్తుగా పిడుగు గ్రౌండ్‌లో పడుతుందని ఊహించలేకపోయామని, తమ సహచరుడైన సోఫ్యాన్‌ను కోల్పోవడం బాధాకరమని గోలోక్ క్లబ్ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆసియా కప్ షెడ్యూల్ విడుదలసెప్టెంబర్ 5న

# భారత్ పాకిస్థాన్ మ్యాచ్



క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ మళ్లీ చూసే అవకాశం రాబోతోంది. ఇటీవలే మహిళల వన్డే ప్రపంచకప్‌లో తలపడిన దాయాదులు ఈసారి ఆసియా కప్2026)లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఆసియా దేశాలు పోటీపడే ఈ మెగా టోర్నీకి దుబాయ్ ఆతిథ్యమిస్తోందని, ఆగస్టు నెలఖరులో మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయని ఆసియా క్రికెట్ మండలి తెలిపింది. గురువారం టోర్నీ షెడ్యూల్ విడుదల చేసింది ఏసీసీ.ప్రతిష్ఠాత్మక మహిళల ఆసియా కప్ షెడ్యూల్ వచ్చేసింది.

దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈ మెగా ఈవెంట్ నిర్వహిస్తున్నామని గురువారం ఆసియా క్రికెట్ మండలి వెల్లడించింది.

ఆగస్టు 28 నుంచి పోటీలు మొదలవుతాయని పేర్కొన్న ఏసీసీ.. అందరూ ఆసక్తి కనబరిచే భారత్, పాకిస్థాన్ మ్యాచ్ సెప్టెంబర్ 5న జరుగనుందని చెప్పింది.

# కొత్త కలయికలో ఇంగ్లండ్‌కు తొలి పరీక్ష

## పోప్ లారెన్స్‌కు పిలుపు



కొత్త కోచ్, కొత్త కెప్టెన్ నేతృత్వంలో ఇంగ్లండ్‌జట్టు తొలి పరీక్షకు సిద్ధమవుతోంది. జో రూట్ సారథ్యం, స్టీఫెన్ ఫ్లెమింగ్ కోచింగ్‌లో మొట్టమొదటి టెస్టు సిరీస్ ఆడుతున్న ఇంగ్లండ్ స్క్వాడ్‌ను ప్రకటించింది. స్వదేశంలో పాకిస్థాన్‌తో మూడు టెస్టుల సిరీస్ కోసం గురువారం ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు() పటిష్టమైన బృందాన్ని ఎంపిక చేసింది. తొలి రెండు మ్యాచ్‌లకు యువకెరటం జాకబ్ బెథెల్ దూరమవ్వగా.. సీనియర్ ఓలీ పోప్ స్క్వాడ్‌లోకి వచ్చాడుబజ్ బాల్ ఆటకు చెల్లుచీటీ ఇచ్చిన ఇంగ్లండ్ నాయకత్వ మార్పు, కోచ్‌గా స్టీఫెన్ ఫ్లెమింగ్ రాక అనంతరం తొలి పరీక్ష ఎదుర్కోనుంది. స్వదేశంలో పాకిస్థాన్‌తో టెస్టు సవాల్‌కు కాచుకొని ఉంది జో రూట్ సేన. దాంతో, మొదటి రెండు టెస్టులకు గురువారం సెలెక్టర్లు 16 మందితో కూడిన స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. అయితే.. జాకబ్ బెథెల్ అనూహ్యంగా స్క్వాడ్‌కు దూరమయ్యాడు. ఇటీవల టీ20లు, వన్డేల్లో ఓపెనర్‌గా రాణిస్తున్న బెథెల్ మోకాలి గాయం కారణంగా అందుబాటులో లేడు. న్యూజిలాండ్‌తో సిరీస్ ఆడని సీనియర్ బ్యాటర్ ఓలీ పోప్, బ్రైడన్ కార్సే, డాన్ లారెన్స్ లకు అవకాశం దక్కింది. జోర్డాన్ కాక్స్ మూడో స్థానంలో ఆడనున్నాడు. ఈమధ్యే న్యూజిలాండ్ చేతిలో 2-1తో సిరీస్ కోల్పోయిన ఇంగ్లండ్ ఈసారి పంజా విసరాలనుకుంటోంది. పాకిస్థాన్‌తో ఆగస్టు 19 నుంచి హెడింగ్లేలో తొలి టెస్టు మొదలవ్వనుంది. రెండో మ్యాచ్ ఆగస్టు 27 నుంచి.. మూడోది సెప్టెంబర్ 9వ తేదీన జరుగనుంది.

# ప్రీక్వార్టర్స్‌కు తన్వీ

టీవలే తైపీ ఓపెన్ నెగ్గి జోరుమీదున్న భారత వర్ధమాన షట్లర్ తన్వీ శర్మ కొరియా మాస్టర్స్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో శుభారంభం చేసింది. ఇక, వెటరన్ స్టార్ కిడాంబి శ్రీకాంత్ ఆదిలోనే ఇంటిబాట పట్టాడు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో మూడో సీడ్ తన్వీ 21-16, 21-15తో యువాన్ అన్ కి (చైనా)ను ఓడించింది. మిగతా భారత అమ్మాయిల్లో ఇషారాని బారువా 21-18, 15-21, 21-7తో లి సో యు (కొరియా)పై, రక్షిత 22-24, 21-12, 21-13తో యూ ఎ యువాన్ (కొరియా)పై, అన్‌మోల్ కర్బ్ 16-21, 21-17, 21-12తో లొ సి యన్ (హాంకాంగ్)పై, శ్రియాన్షి 21-15, 21-14తో యు పొ (చైనీస్ తైపీ)పై, అస్మిత 22-20, 21-18తో రికో హిరమోటో (జపాన్)పై గెలిచి రెండో రౌండ్ చేరారు. పురుషుల సింగిల్స్‌లో మూడో సీడ్ శ్రీకాంత్ 20-22, 21-14, 12-21తో (ఇజ్రాయెల్) చేతిలో, 15-21, 9-21తో పార్క్ సంగ్ యోంగ్ (కొరియా) చేతిలో పరాజయం పాలయ్యారు.

# అనకాపల్లి ప్రజలకు రియల్ హీరో

## సోనూసూద్ ఏం రిక్వెస్ట్ చేశాడో తెలుసా



తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ స్టార్ డమ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు సోనూసూద్. ఈ టాలెంటెడ్ యాక్టర్ విక్రమ్ సహిదేవ్, సంధ్య కాంబోలో వస్తోన్న 'అనకాపల్లి' సినిమాకు సపోర్ట్ చేస్తున్నాడని తెలిసిందే. రీసెంట్‌గా సోనూసూద్ మూవీలోని 'దర్టీ గ్యాంగ్‌స్టర్' సాంగ్ కూడా లాంచ్ చేశాడు. ఆగస్టు 7న సినిమా విడుదల కాబోతుండటంతో మూవీ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది.ప్రమోషనల్ ఈవెంట్‌లో సోనూసూద్ మాట్లాడుతూ.. హీరోహీరోయిన్ల తోపాటు తారక్ పొన్నప్ప అద్భుతంగా నటించాని.. అనకాపల్లి సినిమాను ఇక్కడి ప్రజలు సపోర్ట్ చేయాలని కోరాడు. ఈ చిత్రాన్ని థియేటర్లలో చూసి ఘన విజయాన్ని అందించాలని కోరుకుంటున్నానన్నాడు. ఈ చిత్రం రూ.100 కోట్ల వసూళ్లు రాబట్టేలా చేయడం మీ అందరి బాధ్యత అన్నాడు సోనూసూద్.

ఇక అనకాపల్లి సినిమా కోసం వచ్చిన సోనూసూద్‌కు విక్రమ్ సహిదేవ్ ధన్యవాదాలు తెలియజేశాడు. డైరెక్టర్ త్రినాథ రావుతో నటించడం చాలా ఆనందంగా ఉందని.. ఈ మూవీని అనకాపల్లిలో షూట్ చేయడంతో తాను కూడా అనకాపల్లి కుర్రాడిని అయిపోయానని విక్రమ్ సహిదేవ్ అన్నాడు. తనను నమ్మి అమ్మ అనే పాత్రను ఇచ్చిన దర్శకనిర్మాతలకు హీరోయిన్ సంధ్యా వశిష్ఠ కృతజ్ఞతలు తెలియజేసింది. మా సినిమాలో అందమైన లవ్ స్టోరీతోపాటు ఫ్యామిలీ కూడా ఉంటుందని చెప్పింది. ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో త్రినాథరావు నక్కిన, ఇంద్రజ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. శ్రీనివాస్ వడ్లమాని, కాంద్రేగుల నాయుడు, నందినీ రాయ్, సంగీత ఇతర పాత్రలు పోషిస్తున్నారు.

ఈ మూవీని నక్కిన నరేటివ్స్, భవ్య శ్రీ మూవీ మేకర్స్ బ్యానర్లపై త్రినాథరావు నక్కిన, నాయుడు కాంద్రేగుల సంయుక్తంగా నిర్మిస్తుండగా..

డావ్‌జాండ్ సంగీతాన్ని అం దిస్తున్నాడు. ఈ మూవీకి ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన కథ, స్క్రీన్‌ప్లే అంది స్తుండటంతో కీ రోల్‌లో కూడా నటిస్తుం డటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

### చివరి క్షణాలను గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతమైన

### ప్రదీప్ రావత్ కుమారుడు అంతా నెలన్నరలోనే జరిగిపోయింది



సినీ పరిశ్రమను విషాదంలో ముంచెత్తిన ప్రముఖ నటుడు ప్రదీప్ రావత్ మరణం తర్వాత ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర భావోద్వేగంలో ఉన్నారు. బ్లడ్ క్యాన్సర్‌తో కన్నుమూసిన ప్రదీప్ రావత్ చివరి రోజుల గురించి ఆయన కుమారుడు విక్రమాదిత్య మీడియాతో పంచుకున్న విషయాలు ప్రతి ఒక్కరినీ కలచివేస్తున్నాయి. తండ్రి అనారోగ్యం ఎలా మొదలైంది చివరి క్షణాల్లో ఏం జరిగింది అనే విషయాలను గుర్తు చేసుకుంటూ విక్రమాదిత్య భావోద్వేగానికి లోనయ్యారు. విక్రమాదిత్య తెలిపిన వివరాల ప్రకారం.. మొదట ప్రదీప్ రావత్‌కు కడుపునొప్పి రావడంతో సాధారణ ఇన్ఫెక్షన్‌గా భావించి వైద్యులను సంప్రదించారు. మందులు వాడినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోగా మరింత క్షీణించింది. ఆ సమయంలో కుటుంబ సభ్యుల ఆందోళనతో రక్త పరీక్షలు చేయించగా, తెల్ల రక్త కణాల సంఖ్య అసాధారణంగా పెరిగినట్లు వైద్యులు గుర్తించారు. వెంటనే ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రికి తరలించగా, ఆయనకు బ్లడ్ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది.రెండు నెలల క్రితమే అన్ని హెల్త్ చెకప్‌లు చేయించాం. అప్పటికి అన్నీ సాధారణంగానే ఉన్నాయి. కానీ కేవలం నెలన్నర వ్యవధిలోనే పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇంత వేగంగా వ్యాధి తీవ్రరూపం దాల్చుతుందని మేమెప్పుడూ ఊహించలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. తండ్రి చివరి క్షణాలను గుర్తుచేసుకుంటూ ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. మేమంతా ఐసీయూ బయటే నిలబడి ఉన్నాం. డాక్టర్లు నాన్నకు సీపీఆర్ చేస్తున్న దృశ్యం తలుపు సందులోంచి కనిపించింది. ఆ క్షణంలోనే ఆయనను ఇక కాపాడలేమని నాకు అర్థమైంది అంటూ విక్రమాదిత్య భావోద్వేగానికి గురయ్యారు. ఈ క్లిష్ట సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన అభిమానులు, సినీ ప్రముఖులు, శ్రేయోభిలాషులందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అంత్యక్రియలకు పెద్ద సంఖ్యలో హాజరై తమ తండ్రికి ఘనంగా నివాళులర్పించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ఏపీ బ్రాండ్ అంబాసిడర్‌గా చిరంజీవి

## వైరల్ వార్తలపై మెగాస్టార్ టీమ్ క్లారిటీ



గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో మెగాస్టార్ చిరంజీవిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించనున్నారనే వార్తలు విస్తృతంగా వైరల్ అవుతున్నాయి. రాష్ట్ర పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం, పెట్టుబడులను ఆకర్షించడం కోసం ప్రభుత్వం చిరంజీవిని బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక చేయబోతుందంటూ పలు కథనాలు చక్కర్లు కొట్టాయి. అయితే ఈ ప్రచారంపై తాజాగా చిరంజీవి బృందం అధికారికంగా స్పందిస్తూ పూర్తి స్పష్టత ఇచ్చింది. మెగాస్టార్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తున్నారన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని చిరంజీవి టీమ్ స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న సమాచారం పూర్తిగా నిరాధారమని, ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేకుండా వస్తున్న వార్తలను నమ్మవద్దని అభిమానులు, ప్రజలకు విజ్ఞప్తి చేసింది.ఈ విషయాన్ని చిరంజీవి బృందం అధికారికంగా ఎక్స్ (ట్విటర్) వేదికగా ప్రకటించింది. వాస్తవం కాని సమాచారాన్ని మరింతగా షేర్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించింది. దీంతో గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఇక సినిమాల విషయానికి వస్తే, రీఎంట్రీ తర్వాత మెగాస్టార్ చిరంజీవి వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నా రు. యువ హీరోలకు ఏమాత్రం తగ్గకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలను ప్రకటిస్తూ అభిమానులను అలరిస్తున్నారు. ప్రస్తుతం దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న 'మెగా 158' చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుం టోంది. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.అలాగే చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 22న 'మెగా 158' టైటిల్ టీజర్‌ను విడుదల చేయను న్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. దీంతో ఆ రోజున మెగాస్టార్ అభిమానులకు ప్రత్యేక ట్రీట్ ఉండనుంది.మరోవైపు దర్శకు డు వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' కూడా చివరి దశ పనుల్లో ఉంది. ఈ చిత్రాన్ని దసరా కానుకగా అక్టోబర్ 16న విడుదల చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. విడుదల తేదీపై అధికారిక ప్రకటన కూడా చిరంజీవి పుట్టినరోజు రోజునే వచ్చే అవకా శాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తు న్నాయి. ఈ రెండు చిత్రాల తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో చిరంజీవి మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రాన్ని హీరో నాని నిర్మించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నప్పటికీ, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# చీ అని చీదరించుకునే నలుపురంగే మన జెండా

## స్టన్నింగ్‌గా నాని ది ప్యారడైజ్ టీజర్



టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ది ప్యారడైజ్ దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో మోహన్ బాబు, తనికెళ్లభరణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన నాని, మోహన్ బాబు పోస్టర్లు, గ్లింప్స్ నెట్టింట హైప్ క్రియేట్ చేస్తున్నాయి. కొత్త అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు టీజర్ రూపంలో అదిరిపోయే వార్తను అందించారు మేకర్స్.ది ప్యారడైజ్ టీజర్‌ను లాంచ్ చేశారు. ఇక నుంచి ఈ జాగా మనదే.. అంటూ గూస్‌బంప్స్ తెప్పించే డైలాగ్‌తో షురూ అయింది టీజర్. మే ప్యారే ప్యారడైజ్ వాసియో అంటూ మోహన్ బాబు స్టైలిష్ ఎంట్రీ ఇవ్వగా.. సర్కార్ ఉన్నది ఈ దొరల కోసమా.. జనం కోసమా.. అంటూ సంభాషణలు సాగుతున్నాయి. చీ అని చీదరించుకునే నలుపురంగే మన జెండా.. కాకే దాని మీద గుర్తు అంటూ..నాని ఓ జాతికి నాయకత్వం వహించే నాయకుడిగా అదిరిపోయే యాక్టింగ్‌తో బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమని టీజర్ చెప్పకనే చెబుతోంది. నాని నయా అవతార్, మోహన్ బాబు స్టైలిష్ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి.ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్‌లో నటిస్తుండగా.. కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు.

ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓ వైపు బ్లాక్ బస్టర్ దసరా కాంబో రిపీట్ అవడం, మరోవైపు జెర్సీ, గ్యాంగ్ లీడర్ తర్వాత నాని-అనిరుధ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ది ప్యారడైజ్‌పై క్యూరియాసిటీ పెరిగిపోతుంది.

# అనకాపల్లిని వినూత్నంగా రిలీజ్

## ప్రేక్షకుల తీర్పు తర్వాతే వైడ్‌గా రిలీజ్





టాలీవుడ్‌లో ఈ వారం పలు చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వస్తుండగా, వాటిలో చిన్న సినిమాగా తెరకెక్కిన 'అనకాపల్లి' ప్రత్యేకంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సాధారణంగా సినిమాలు ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా లేదా తెలుగు రాష్ట్రాల్లో భారీ స్థాయిలో విడుదలవుతుంటాయి. కానీ 'అనకాపల్లి' చిత్ర బృందం మాత్రం అందుకు భిన్నంగా వినూత్న నిర్ణయం తీసుకుంది. ముందుగా ఈ సినిమాను అనకాపల్లి ప్రాంతంలో మాత్రమే విడుదల చేసి, అక్కడి ప్రేక్షకుల అభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాతే ఇతర ప్రాంతాల్లో విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించారు.విక్రమ్ సహిదేవ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్నారు. కమర్షియల్ దర్శకుడు నక్కిన త్రినాథరావు కథను అందించడంతో సినిమాపై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.తొలి షెడ్యూల్ ప్రకారం ఈ చిత్రాన్ని ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని భావించిన చిత్ర బృందం, చివరి నిమిషంలో రిలీజ్ ప్లాన్‌ను పూర్తిగా మార్చేసింది. తాజాగా నిర్మాత లగడపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. "ఈ సినిమా అనకాపల్లి ప్రాంతం నేపథ్యంలో రూపొందింది. అందుకే ముందుగా అక్కడి ప్రజలకే చూపించాలని నిర్ణయించుకున్నాం. వారి స్పందనను గౌరవిస్తూ, తర్వాత మిగతా ప్రాంతాల్లో విడుదల చేస్తాం" అని తెలిపారు. ఈ నిర్ణయం చిన్న సినిమాలకు కొత్త తరహా ప్రమోషన్ స్ట్రాటజీగా మారింది.సాధారణంగా పెద్ద సినిమాలకు మాత్రమే ప్రీమియర్ షోలు లేదా ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహిస్తుంటారు. కానీ ఒకే ప్రాంతంలో పూర్తి స్థాయిలో థియేట్రికల్ రిలీజ్ చేయడం అరుదైన విషయంగా మారింది. దీంతో 'అనకాపల్లి' సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా అనకాపల్లి ప్రాంత ప్రజలు ఈ చిత్రాన్ని ఎలా స్వీకరిస్తారన్నది ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఈ చిత్రంలో విక్రమ్ సహిదేవ్ సరసన సంధ్య వశిష్ట హీరోయిన్‌గా నటిస్తుండగా, తారక్ పొన్నప్ప, ఇంద్రజ, శ్రీనివాస్ వడ్లమాని తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. స్థానికత, భావోద్వేగాలు, సహజమైన పాత్ర లతో రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని చిత్ర యూని ట్ విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

అనకాపల్లి ప్రేక్ష కుల నుంచి మంచి స్పందన లభిస్తే, త్వరలోనే ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని సమాచారం. మరి ఈ వినూత్న రిలీజ్ స్ట్రాటజీ ఎంతవరకు సక్సెస్ అవుతు ందో, 'అనకాపల్లి' ప్రేక్షకుల మనసు గెలుచు కుంటుందో తెలియాలంటే మరికొద్ది గంటలు వేచి చూడాల్సిందే.

# సల్మాన్ ఖాన్‌కు కోర్టు సమన్లు బీయింగ్

## హ్యూమన్ జ్యువెలరీ కేసులో కీలక పరిణామం



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, ఆయన సోదరి అల్విరా ఖాన్‌లకు చండీగఢ్ జిల్లా కోర్టు సమన్లు జారీ చేయడం సినీ, వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 'బీయింగ్ హ్యూమన్' జ్యువెలరీ బ్రాండ్ పేరుతో కోట్ల రూపాయల మోసం జరిగిందంటూ నమోదైన కేసులో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో సల్మాన్, అల్విరాతో పాటు 'స్టైల్ అండ్ కంటెంట్ జ్యువెలరీ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ డైరెక్టర్లకు కూడా నోటీసులు జారీ చేసిన న్యాయస్థానం, అక్టోబర్ 5న విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది.చండీగఢ్‌కు చెందిన వ్యాపారవేత్త అరుణ్ గుప్తా దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ వ్యవహారం కోర్టుకు చేరింది. ఫిర్యాదు ప్రకారం, 'బీయింగ్ హ్యూమన్' జ్యువెలరీ షోరూమ్‌ను మణిమజ్రా ప్రాంతంలో ప్రారంభించాలని కంపెనీ ప్రతినిధులు ప్రోత్సహించడంతో తాను సుమారు రూ.3 కోట్ల పెట్టుబడి పెట్టినట్లు ఆయన తెలిపారు. ఇందులో షోరూమ్ ఇంటీరియర్, డెవలప్‌మెంట్ పనులకే దాదాపు రూ.1 కోటి ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు.అయితే షోరూమ్ ప్రారంభమైన తర్వాత ఒప్పందంలో పేర్కొన్న విధంగా కంపెనీ నుంచి ఎలాంటి వ్యాపార సహకారం అందలేదని, 2020 ఫిబ్రవరి నుంచి నగలు, స్టాక్ సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని ఆరోపించారు. దీంతో వ్యాపారం తీవ్రంగా దెబ్బతిని చివరకు షోరూమ్‌ను మూసివేయాల్సిన పరిస్థితి వచ్చిందని కోర్టుకు వివరించారు.సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు 'బీయింగ్ హ్యూమన్' బ్రాండ్‌కు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. దుస్తులు, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులతో పాటు జ్యువెలరీ విభాగంలో కూడా ఈ బ్రాండ్ విస్తరించింది. అయితే ఇప్పుడు అదే బ్రాండ్ పేరుతో మోసం జరిగిందన్న ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. ఈ వివాదంపై గతంలో స్పందించిన సంబంధిత సంస్థ, 2018లో జరిగిన వ్యాపార ఒప్పందంలో సల్మాన్ ఖాన్‌కు ప్రత్యక్ష ప్రమేయం లేదని స్పష్టం చేసింది. ఇది కేవలం బ్రాండ్ లైసెన్సింగ్ ఒప్పందానికి సంబంధించిన అంశమని తెలిపింది. అయినప్పటికీ, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకున్న కోర్టు సల్మాన్ ఖాన్, అల్విరా ఖాన్‌లకు సమన్లు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ కేసులో తదుపరి విచారణ అక్టోబర్ 5న జరగనుంది. ఆ రోజున సల్మాన్ ఖాన్, అల్విరా ఖాన్‌తో పాటు సంబంధిత సంస్థ ప్రతినిధులు కోర్టు ఎదుట హాజరుకానున్నారు. విచారణ అనంతరం ఈ వ్యవహారంలో తదుపరి చట్టపరమైన చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి.

# ఆ విషయంలో డబ్బు సంపాదించడం

## తప్పు కాదు మల్లికా షెరావత్




కరణ్ జోహర్ హోస్ట్‌గా 'ది ట్రేటర్స్ సీజన్ 2' రియాలిటీ షోలో 20 మంది కంటెస్టెంటు లు పాల్గొంటున్నారు. దీనిలో ఒక కంటెస్టెంట్‌గా బాలీవుడ్ సినీ తార మల్లికా షెరావత్‌ను తీసుకున్నారు. ఆ 20 మందిలో మల్లికకే ఎక్కువ పారితోషికం ఇస్తున్నట్లు వచ్చిన వార్తలు సోషల్ మీడియాలో హాట్ హాట్‌గా మారాయి. దీంతో ఈ వార్తలు నిజమేనని ఆమె నవ్వుతూ ఒప్పుకొన్నారు. బిగ్‌బాస్, ఖత్రోంకే ఖిలాడీ వంటి షోలలో ఆఫర్లు వచ్చినా తిరస్కరించాను. ది ట్రేటర్స్ 2 చాలా ఆసక్తిని కలిగించిన మొదటి రియాలిటీ షో అని, అందుకే దీనిలో పాల్గొనడానికి ఒప్పుకొన్నానని ఆమె అన్నారు.

**క్షమాపణలు ఎందుకు చెప్పాలి**

ఈ షోలో పాల్గొంటున్నందుకు మల్లిక ఎంత తీసుకుంటున్నారో చెప్పలేదు. కానీ సుమారు రూ. 7 లక్షల నుంచి రూ. 9 లక్షల వరకు తీసుకుంటున్నట్లు సమాచారం. స్వతంత్రంగా ఉన్నప్పుడు ఎవరికైనా డబ్బు చాలా ముఖ్యం. మనం జీవించడానికి అవసరమైనవి ఫ్రీగా రావు. వాటి కోసం డబ్బులు చెల్లించాలి. అలాంటప్పుడు డబ్బులు సంపాదించినందుకు సారీ ఎందుకు చెప్పాలి అని ఆమె బదులిచ్చారు. తన విలువను తాను తెలుసుకునేందుకు ఎప్పుడూ నమ్ముతాను. అన్యాయంగా అత్యధికంగా డబ్బు ఇచ్చే ఏ పనిని ఒప్పుకోను అని తెలిపారు. తాను స్వయంకృషితో ఎదిగిన మహిళను. కాబట్టి నాకు నచ్చిన పని చేస్తాను. నేను సంపాదించిన డబ్బుతో లగ్జరీ వస్తువులను కొనుక్కోవడం ఇష్టమని పేర్కొన్నారు.

**ట్రేటర్స్ నచ్చడానికి కారణం**

ఇతర రియాలిటీ షోలు నాకు నచ్చలేదు. కానీ ఈ ట్రేటర్స్‌లో సైకాలజికల్, స్ట్రాటజీ డ్రివెన్ ఫార్మాట్ చాలా నచ్చింది. దీనిలో నటించడానికి మొదట్లో సంకోచించాను. నా మేనేజర్ చెప్పడంతో ట్రేటర్స్ మొదటి సీజన్ చూశాను. ఈ షోలో ఒక వ్యక్తి ముసుగు వెనుక దాక్కొంటారు. మిగిలిన ఆటగాళ్లు ఆ ముసుగు వెనుక ఉన్న వ్యక్తిని గమనించాలి. దీనిలో గెలవాలని, అందరి దృష్టిలో పడాలనే తపనతో నిజ జీవితంలో చేయని పనులను ఈ షో చేయిస్తుంది. ఈ షో అందరిని ఒక ఆట ఆడిస్తుందనడంలో సందేహం లేదు. అందుకే ఈ షోలో ఆడేందుకు ఒప్పుకొన్నాని అన్నారు.


**Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060** TGTEL/25/A4111